ప్రజాశక్తి

శనివారం 27 జనవరి 2024

8 పేజీలు





ఎన్‌టిఆర్ కృష్ణా

ఘనతంత్ర వేడుకలు



జెండాను ఆవిష్కరిస్తున్న కృష్ణాజిల్లా కలెక్టర్ రాజాబాబు

- రాష్ట్ర వేడుకల్లో పాల్గొన్న గవర్నర్, సిఎం
- కృష్ణా, ఎన్‌టిఆర్ జిల్లాల్లో జెండావిష్కరణలు
- ఆకట్టుకున్న శకటాలు, ప్రదర్శనలు

75వ భారత గణతంత్ర దినోత్సవాన్ని శుక్రవారం కృష్ణా, ఎన్‌టిఆర్ జిల్లాల్లో ఘనంగా నిర్వహించారు. విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో జరిగిన రాష్ట్ర వేడుకల్లో గవర్నర్ అబ్దుల్ నజీర్ జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో సిఎం జగన్‌మోహన్‌రెడ్డితో పాటు ఆయన సతీమణి భారతిరెడ్డి పాల్గొన్నారు. కృష్ణా, ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టరేట్లలో కలెక్టర్లు పి.రాజాబాబు, ఎస్.డిల్లీరావు, విజయవాడ నగర పాలక సంస్థ కార్యాలయంలో మేయర్ రాయన భాగ్యలక్ష్మి పతాకాలను ఆవిష్కరించారు. వేడుకల్లో భాగంగా అభివృద్ధికి సంబంధించి ప్రదర్శించిన శకటాలు ఆకట్టుకున్నాయి. చిన్నారులు ప్రదర్శించిన ప్రదర్శనలు ఆకర్షించాయి. అనంతరం విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించిన అధికారులు, సమాజ సేవలో భాగస్వాములవుతున్న వ్యక్తులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయా జిల్లాల కలెక్టర్లు మాట్లాడుతూ ప్రజాస్వామ్యం, గణతంత్ర దినోత్సవం అన్ని రంగాల్లో ప్రగతికి ఐక్యతతో సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. దేశ పౌరులుగా హక్కులను అనుభవించడంతో పాటు విధులు, బాధ్యతల విషయంలో నిబద్ధతతో వ్యవహరించాలన్నారు.

... పూర్తి వార్తలు మెయిన్, టబ్లాయిడ్‌లో



జెండాను ఆవిష్కరిస్తున్న ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డిల్లీరావు



గణతంత్ర వేడుకల్లో మాట్లాడుతున్న మేయర్ భాగ్యలక్ష్మి





ఎట్ హోమ్‌లో గవర్నర్ నజీర్, సిఎం జగన్



అంగన్‌వాడీల పోరాటం స్ఫూర్తిదాయకం

అభినందన సభలో నాయకులు

ప్రజాశక్తి-విజయవాడ

సమస్యల పరిష్కారం కోసం 42 రోజుల పాటు సమ్మె కొనసాగించి విజయం సాధించిన అంగన్‌వాడీల పోరాటం అనేక రంగాల కార్మికులకు స్ఫూర్తిదాయకంగా నిలిచిందని పలువురు వక్తలు అన్నారు. విజయవాడ ఎంబివికెలో అంగన్‌వాడీల అభినందన సభ శుక్రవారం జరిగింది. సభకు ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు టి.గజలక్ష్మీ అధ్యక్షత వహించగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.సుబ్బరావమ్మ మాట్లాడుతూ ఐక్యతే అంగన్‌వాడీల ఉద్యమానికి బలం అని చెప్పారు. ఎస్మా చట్టాలు, నిర్బంధాలు, అక్రమ కేసులు, అరెస్టులు, పోలీసుల దెబ్బలు అన్నింటినీ అధిగమించి అంగన్‌వాడీలు చరిత్రలో ఎన్నడూ లేని రీతిలో ఉద్యమించడంతో ప్రభుత్వం దిగిరాక తప్పలేదన్నారు. పౌర సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు చిగురుపాటి బాబూరావు మాట్లాడుతూ ప్రభుత్వం అత్యంత కర్కశంగా వ్యవహరించినా, వ్యతిరేక మీడియా ఎంత దుష్ప్రచారం చేసినా వాటన్నింటినీ తట్టుకొని అధిగమించి న్యాయమైన కోర్కెలను అంగన్‌వాడీలు సాధించుకున్నారని చెప్పారు. సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.అజయ్‌కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వాన్ని గడగడలాడించే రీతిలో ఉద్యమించి అంగన్‌వాడీలు తమ న్యాయమైన కోర్కెలను సాధించుకున్నారని అన్నారు. యూనియన్ గౌరవాధ్యక్షులు డివి కృష్ణ మాట్లాడుతూ అంగన్‌వాడీలు సమరోత్సాహంతో నడిపిన పోరాటం కారణంగా అనివార్య పరిస్థితుల్లో ప్రభుత్వం దిగిరాక తప్పలేదన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌సిహెచ్ శ్రీనివాస్, యూనియన్ ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి ఎన్‌సిహెచ్ సుప్రజ, శ్రామిక మహిళా జిల్లా కన్వీనర్ ఎ.కమల, నాయకులు జయనీరత్నకుమారి, (మిగతా 6లో)

మనువాదుల నుంచి రాజ్యాంగాన్ని కాపాడుకుందాం

- మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు
- విజయవాడలో ట్రాక్టర్, బైక్ ర్యాలీ



ర్యాలీలో పాల్గొన్న నాయకులు

ప్రజాశక్తి-విజయవాడ

మనువాదుల నుంచి భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన అవసరముందని సంయుక్త కిసాన్ మోర్చా రాష్ట్ర కన్వీనర్, మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు అన్నారు. సంయుక్త కిసాన్ మోర్చా, కేంద్ర కార్మిక సంఘాల ఐక్యవేదిక పిలుపుమేరకు శుక్రవారం విజయవాడలో మీసాల రాజారావు వంతెన నుండి పడవల రేవు వరకు ట్రాక్టర్, బైక్, ఆటో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు ఎన్‌టిఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌సిహెచ్ శ్రీనివాస్ రాజ్యాంగ పరిరక్షణ ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం శ్రీనివాస్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి యలమందరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో శోభనాద్రీశ్వరరావు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం (మిగతా 6లో)

వైఎస్ఆర్, జగన్ పాలనకు ఎంతో వ్యత్యాసం

ఎపిసిసి అధ్యక్షులు షర్మిల



ప్రజాశక్తి-విజయవాడ అర్బన్ : వైఎస్ఆర్ పాలనకు, జగన్ పాలనకు ఎంతో వ్యత్యాసం ఉందని ఎపిసిసి అధ్యక్షులు వై.ఎస్.షర్మిల అన్నారు. వైఎస్ఆర్‌ను అభిమానులంతా ఆయన ఆశయాలను కాపాడలని పిలుపునిచ్చారు. విజయవాడలో శుక్రవారం జరిగిన కృష్ణాజిల్లా కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో ఆమె మాట్లాడుతూ వైఎస్సార్ జలయజ్ఞంపై ఎంతో దష్టి పెట్టారన్నారు. బడ్జెట్లో దాదాపు 15 శాతం నిధులు కేటాయించారని తెలిపారు. అందుకేఆనాడు ప్రాజెక్ట్‌లు నిజ రూపం దాల్చాయన్నారు. పోలవరం పనులు 32 శాతం పనులు పూర్తి చేశారన్నారు. ఆయన మరణం తర్వాత ప్రాజెక్ట్ పక్కన (మిగతా 6లో)



సదస్సు పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : ఓట్ ఫర్ ఓ.పి.యస్ పేరుతో పాత పెన్షన్ పునరుద్ధరణ కోసం ఈ నెల 28న రాజమండ్రిలో యు.టి.ఎఫ్ ఆధ్వర్యంలో జరిగే సదస్సు జయప్రదం చేయాలని ఎన్‌టిఆర్ జిల్లా యుటిఎఫ్ ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం ఆదివారం నగరంలోని యుటిఎఫ్ భవన్‌లో జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు నక్కా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన వారం రోజుల్లో సిపిఎస్ విధానం రద్దుచేసి పాత పెన్షన్ విధానం పునరుద్ధరిస్తామన్న ప్రస్తుత ప్రభుత్వం నాలుగేళ్ళ తర్వాత జిపిఎస్ అనే మరో కొత్త పెన్షన్ విధానం మనముందుకు తెచ్చిందన్నారు. గత ప్రభుత్వం ప్రతిపాదించిన 50 శాతం పెన్షన్ కు అదనంగా డిఏ కలిపి ఇస్తామందిఅని. ఎవరి అభిప్రాయాలతో నిమిత్తం లేకుండానే చట్టం కూడా చేసేసిందని తెలిపారు. యుటిఎఫ్ ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్షులు కె.శ్రీనివాసరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి సుందరయ్య మాట్లాడారు. యుటిఎఫ్ రాష్ట్ర ప్రచురణల కమిటీ కన్వీనర్ ఎం.హనుమంతరావు, ఐక్యఉపాధ్యాయ పత్రిక ప్రధాన సంపాదకులు యన్.కుమార్ రాజా, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ ఏ.గోపాల కష్ణ, ఐక్య ఉపాధ్యాయ సబ్ ఎడిటర్ కే .శ్రీనివాస్ రావు, కష్ణా జిల్లా నాయకులు డి.నిరీక్షణరావు, బొల్ల వెంకటేశ్వర రావు, యస్.చలపతి రావు పాల్గొన్నారు

మెరిట్ విద్యార్థులకు నగదు బహుమతులు

భవానీపురం : స్థానిక భవానీపురంలోని నేతాజీ హైస్కూల్ నందు రిపబ్లిక్ డే సందర్భంగా 2022-2023 విద్యా సంవత్సరంలో టెన్త్‌లో అత్యధిక మార్కులు సాధించిన ఐదుగురు విద్యార్థులకు రూ. 30 వేలు నగదు బహుమతిని అందజేశారు. శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమంలో వైసీపీ పశ్చిమ సమన్వయకర్త షేక్ ఆసిఫ్, 42 డివిజన్ కార్పొరేటర్ పి. చైతన్య రెడ్డి ,నేతాజీ హైస్కూల్ చైర్మన్ కె.తిరుపతిరెడ్డి, డైరెక్టర్లు కె. రాజేష్, కె.దినేష్ పాల్గొని తొలుతగా జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం పదో తరగతిలో 600 మార్కులకు గాను 582 మార్కులు సాధించిన ఎస్ కె. సమర్ సాదియకు రూ. 10 వేలు 581 మార్కులు సాధించిన ఎన్. హర్షిత, 575 మార్కులు సాధించిన ఎస్ కె.సమీరా, 567 మార్కులు సాధించిన ఎస్ కే. రహీముల్లా, 560 మార్కులు సాధించిన బి. భావనలకు ఒక్కొక్కరికీ రూ.5 వేలు చెక్కులను అందజేశారు. నేతాజీ హైస్కూల్ అలుమిని ట్రస్ట్ ద్వారా స్కూలు యాజమాన్యం అతిథుల చేతుల మీదుగా ఈ నగదు బహుమతి విద్యార్థులకు అందించారు.

ఉత్తమ ఉద్యోగులకు అవార్డులు

ప్రజాశక్తి - అజిత్ సింగ్ నగర్ : విజయవాడ రూరల్ ఎంపిడిఒ బి.భార్గవి ఉత్తమ ఎంపిడిఒ ఎన్నికయ్యారు. **మైలవరం :** స్థానిక ఎంపిడిఒ బి.ఎం.లక్ష్మీ కుమారి, స్థానిక గిరిజన పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉడత లక్ష్మీనారాయణ ప్రశంసా పత్రాలను అందుకున్నారు. రాష్ట్రంలోని మూడు జిల్లాల ఉత్తమ ఎలక్ట్రికల్ సెక్షన్ అధికారిగా గణపవరం విద్యుత్ సబ్ స్టేషన్ ఎలక్ట్రికల్ ఏఈ పర్వతనేని సాంబశివరావు ఎంపికయ్యారు. **విస్సన్నపేట :** మైలవరం సబ్ డివిజన్ పోలీస్‌స్టేషన్‌లో పనిచేస్తున్న చిన్న నాగరాజుకి ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డిల్లీరావు అవార్డు అందజేశారు. మండల పరిషత్ కార్యాలయ జూనియర్ అసిస్టెంట్ జగదీష్, కలగర సచివాలయం ఇంజినీరింగ్ అసిస్టెంట్ కృష్ణ, తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్ డ్రైవర్ సిహెచ్.గణేష్‌కు ఉత్తమ ప్రతిభ అవార్డులు కలెక్టర్ అందజేశారు.

మామిడి తోటల పరిశీలన

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : రెడ్డికుంట గ్రామంలో ఏబిఎన్ఎన్ కంపెనీ అంతర్జాతీయ ఎగుమతిదారులు రెడ్డికుంట, రాఘవపురం ముందడుగు గ్రామాల్లో మామిడి తోటలను శుక్రవారం పరిశీలించారు. రైతుల దగ్గర నుండి కాయలను కొనేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. కావాల్సిన నాణ్యత ప్రమాణాలను రెడ్డిగూడెం ఉద్యానాధికారి నరేంద్రకుమార్, రైతు ఉత్పత్తి దారుల (ఎఫ్‌పిఒ) డైరెక్టర్లకు వివరించారు. కాయలు 300 - 400 గ్రాములు ఉండాలి, పండు కవర్ కప్పి ఉండాలని వివరించారు. కవర్లు కట్టిన తోటలను కూడా పరిశీలించారు. రైతు సోదరులు మామిడి నాణ్యత ప్రమాణాలు పాటిస్తే అధిక ఆదాయం పొందే అవకాశం ఉందని వారు తెలిపారు. తోటలను పరిశీలనలో తామరపురుగులు అధికంగా ఉన్నట్టు గుర్తించారు. వీటి నివారణకు జిగురు నీలం అట్టలను తోటలలో వేలాడతీయాలని పొగ పెట్టడం చేయొచ్చు అని తెలిపారు.. నివారణకు థయోమిథాక్సిమ్ 1 గ్రా/లీ లేధా ఇమెడాక్లోప్రిడ్ 0.5 మి.లీ/ లి ను వారం రోజుల వ్యవధిలో పిచికార్చెయ్యాలి అని వివరించారు.

జుజ్జూరు అభివృద్ధికి కృషి చేయాలి : జెల్లి విల్సన్



మాట్లాడుతున్న జెల్లి విల్సన్

ప్రజాశక్తి - వీరులపాడు : జుజ్జూరు మండల కేంద్రంను నిధులు కేటాయించి అభివృద్ధి పరచాలని మాజీ ఎంఎల్‌సి జెల్లి విల్సన్ కోరారు. జుజ్జూరు రెవెన్యూ కార్యాలయంలో సిపిఐ నాయకులుగా, ఎమ్మెల్సీగా ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేసిన జెల్లి విల్సన్‌ను రిపబ్లిక్‌డే సందర్భంగా అభినందించారు. అనంతరం వీరులపాడుకు చెందిన రంగస్థల కళాకారులు హనుమంతరావును సన్మానించారు. తహశీల్దార్ ఆశయ నాయక్ మాట్లాడుతూ జెల్లి విల్సన్ ఎమ్మెల్సీ కాలంలో వారి విధులు నుండి పక్కా భవనం ఏర్పాటు చేశారని ఈ భవనం వల్ల జుజ్జూరు మండల కేంద్ర కార్యాలయాన్ని ఇక్కడ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రూ.50 లక్షలతో గ్రామానికి గ్రామ ప్రజలకు అవసరాల కోసం ఏర్పాటు చేసే భవనాన్ని ప్రస్తుతం 50 వేల జనాభా కలిగిన మండలానికి మండల కేంద్ర కార్యాలయంగా ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. నిత్యం వేలాది మంది ప్రజలు ఈ కార్యాలయం నుండి పలు ప్రభుత్వ సేవా కార్యక్రమం వినియోగించుకుంటున్నారని చెప్పారు. జెల్లి విల్సన్ మాట్లాడుతూ జుజ్జూరు గ్రామంలో ఎక్కువ ప్రజలు పేద ప్రజలు ఉన్నారని ఎస్సీ ఎస్టీ సామాజిక తరగతుల ప్రజలు 70శాతం ఉన్నాయని, గ్రామాన్ని అన్ని రాజకీయ పార్టీలు అధికారంలో ఉన్న సందర్భంలో వారు గ్రామానికి ప్రత్యేక నిధులు కేటాయించి అభివృద్ధి పరిచారని తెలిపారు.

షాదీ ఖానా పనుల నిలుపుదలపై నిరసన

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : పట్టణంలోని షాదిఖానా పనుల నిలుపుదలను వ్యతిరేకిస్తూ శుక్రవారం ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో పట్టణంలో నిరసనగా ర్యాలీ చేపట్టారు. పట్టణంలో ప్రధాన వీధుల గుండా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను సహకారంతో నిర్మిస్తున్న షాదీ ఖానాకు ప్రతి ఒక్కరు సహకరించాలని ముస్లిములు కోరారు.

క్యాట్‌లో శ్రీ చైతన్య విద్యార్థుల సత్తా

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : క్యాట్‌లో సత్తా చాటిన విద్యార్థులకు శుక్రవారం శ్రీ చైతన్య పాఠశాలప్రిన్సిపల్ ఐనూల్ బహుమతులను అందజేశారు. ఆల్ ఇండియా లెవెల్ లో జరిగిన నాలెడ్జ్ అసెస్మెంట్ టెస్ట్ లెవెల్ టూ లో ఇబ్రహీంపట్నం శ్రీ చైతన్య విద్యా సంస్థ విద్యార్థులు తమ ప్రతిభను కనబరిచారు.

విద్యార్థులకు ప్రపంచ పరిజ్ఞానం అవసరం

- అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ఓఎస్‌డి జోషి

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : ప్రపంచంలో చోటు చేసుకుంటున్న రోజువారీ పరిణామాలను తెలుసుకోవడం ద్వారా విద్యార్థులు తమను తాము ఉన్నతంగా తీర్చిదిద్దుకోగలరని బి ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ఓఎస్ డి వెలగా జోషి అన్నారు. వడ్లమూడి బ్రదర్స్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కృష్ణా ఎన్టీఆర్ జిల్లాలలోని పాఠశాల స్థాయి విద్యార్థులకు గొల్లపూడి ఎస్పీఎస్ ఆర్ సి హైస్కూలులో శుక్రవారం క్విజ్, వ్యాసరచన పోటీలు జరిగాయి. క్విజ్ పోటీల్లో మొత్తం 116 టీములు, వ్యాసరచన పోటీల్లో 216 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేనేజింగ్ ట్రస్టీ వడ్లమూడి రామకష్ణ అధ్యక్షతన జరిగిన బహుమతి ప్రదానోత్సవ సభకు ముఖ్య అతిథిగా హాజరైన జోషి మాట్లాడుతూ పాఠ్యపుస్తకాలతో పాటు ప్రపంచ పరిజ్ఞానాన్ని కూడా విద్యార్థులు పెంపొందింప చేసుకోవాలని సూచించారు. పోటీల్లో పాల్గొని విశేష ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించారు. అనంతరం క్విజ్, వ్యాసరచన పోటీల్లో పాల్గొన్న విద్యార్థులకు జోషి బహుమతులను అందజేశారు. క్విజ్ పోటీలో నందిగామ శ్రీ విద్యా హై స్కూల్ విద్యార్థులు ప్రథమ స్థానంలో నిలిచి పదివేల రూపాయల నగదు బహుమతిని అందుకోగా, ద్వితీయ బహుమతిగా ఐదు వేల రూపాయలు విజయవాడ నలంద విద్యానికేతన్ విద్యార్థులు అందుకున్నారు. గుంటుపల్లి సెయింట్ ఆన్స్ విద్యార్థులు తతీయ స్థానంలో నిలిచారు. వ్యాసరచన పోటీల్లో కొండపల్లి జెడ్పి హైస్కూల్ విద్యార్థినులు టి.వెన్నెల ఎం.కీర్తన, నున్న జడ్పీ హైస్కూల్ విద్యార్థి బి.వరుణ్ తేజ ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలను గెలుచుకున్నారు. పోటీల్లో పాల్గొన్న సుమారు 600 మంది విద్యార్థులకు సర్టిఫికెట్‌తో పాటు పుస్తకాలను కానుకగా అందజేశారు. తొలుత ట్రస్ట్ సభ్యురాలు వడ్లమూడి పద్మ సభికులను వేదిక పైకి ఆహ్వానించగా, మరో సభ్యుడు రవితేజ వందన సమర్పణ చేశారు.



క్విజ్ ప్రథమ బహుమతి విజేతలకు మెమెంటో అందజేస్తున్న వెలగా జోషి

ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

శుక్రవారం పలుచోట్ల గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలు, కార్యాలయాలు, పార్టీల కార్యాలయాలు, స్వచ్ఛంద సంస్థలు తదితర ప్రాంతాల్లో పతాకావిష్కరణలు జరిగాయి.

ప్రజాశక్తి - విజయవాడ, అర్బన్ : 'భారత్ బచావో" ఆధ్వర్యాన శుక్రవారం నగరంలోని బిఆర్ అంబేద్కర్ స్మృతివనం ప్రాంగణంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి జి.వి రంగారెడ్డి భారత రాజ్యాంగ పీఠికలోని అంశాలను ప్రతిజ్ఞ చేయించారు. రాష్ట్ర చైర్మన్ చిగురుపాటి భాస్కరరావు మాట్లాడుతూ మతోన్మాదం, మనువాద ఫాసిస్టు పాలక బిజెపిని గద్దె దింపేందుకు మోడీ హటావో దేశ్‌కి బచావో నినాదంతో ప్రజల్లోకి వెళుతున్నామన్నారు. **అజిత్ సింగ్ నగర్ :** స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో 75వ గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎంపిడిఒ బి.భార్గవి కార్యక్రమంలో ఏర్పాటుచేసిన చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. **కంచికచర్ల :** స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సిబ్బంది జెండా ఎగురవేశారు. ఎంపిపి మలక్ బషీర్ పాల్గొన్నారు. గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ వేల్పుల సునీత ఆధ్వర్యంలో జరిగిన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వేమా సురేష్ బాబు, కార్యదర్శి మీర్జావలి పాల్గొన్నారు. తహశీల్దార్ కార్యాలయం వద్ద డిప్యూటీ తహశీల్దార్ నాగులు మీరా జెండా ఎగురవేశారు. సిఐ కార్యాలయం వద్ద ఐవి నాగేంద్ర కుమార్, పోలీస్ స్టేషన్ వద్ద ఎస్సై సుబ్రహ్మణ్యం జెండా ఎగురవేశారు. గ్రంథాలయం వద్ద అల్లూరి రామ చంద్రుడు, విజయవాడ రూరల్ పి.నైనవరం గ్రామంలోని పంచాయతీ కార్యాలయంలో గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. గ్రామ సర్పంచ్ బట్ట సోమయ్య జెండా ఎగురవేశారు. **మైలవరం :** గణతంత్ర దినోత్సవ వేడుకలను శుక్రవారం మైలవరంలో ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు కార్యాలయాల్లో అధికారులు, ప్రజా ప్రతినిధులు జాతీయ జెండాను ఎగరవేసి మిఠాయిలు పంచారు. స్థానిక నారాయణ పాఠశాలలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకర్షించాయి. ఎస్ఎస్‌కె పాఠశాలలో హిందీ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న మేడ మధుసూదన్ రావు తండ్రి జ్ఞాపకార్థం గత ఏడాది పదో తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన పదిమంది విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు.

రెడ్డిగూడెం : అన్ని ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల్లో, కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగురవేసి స్వీట్స్ పంపిణీ చేశారు. **వీరులపాడు :** మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జాతీయ జెండాను మండల విస్తరణ అధికారి ఏసుబాబు జాతీయ జెండా ఆవిష్కరించారు. పంచాయతీ కార్యాలయంలో గ్రామ సర్పంచి రామావత్ కోటి జండా ఆవిష్కరించారు. మండల తహశీల్దార్ కార్యాలయంలో మండల తహశీల్దార్ ఆశా నాయక్ జండా ఆవిష్కరించారు. పోలీస్‌స్టేషన్లో ఎస్సై మహాలక్ష్మి జాతీయ జెండా ఆవిష్కరించారు. గ్రామంలో వ్యవసాయ సహకార సంఘం కార్యదర్శి వెంకట్రావు ఆవిష్కరించారు. జర్నలిస్ట్ కార్యాలయం వద్ద జాతీయ జెండా ప్రెస్ క్లబ్ గోపిశెట్టి వెంకట వరప్రసాద్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్లస్ కబ్ గౌరవ అధ్యక్షులు లాల్ అహ్మద్ గౌస్ జర్నలిస్టులు వెంకటేశ్వరరావు ఆంధ్రజ్యోతి శ్రీనివాసరావు ఉదయభాస్కర్ సురేషు తాళ్ల శ్రీనివాసరావు జూనియర్ గర్ల్స్, తదితరులు పాల్గొని గణతంత్ర వేడుకలు శుభాకాంక్షలు తెలిపారు. **విస్సన్నపేట :** విస్సన్నపేట మండలంలోని స్థానిక అంబేద్కర్ సెంటర్లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, బాబు జగజ్జీవన్‌రావ్ విగ్రహాలకు గణతంత్ర దినోత్సవం సందర్భంగా దళిత బహుజన ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఆ మహనీయులకు పూలమాలలు వేసి గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకున్నారు. **పెనుగంచిప్రోలు :** స్థానిక తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానం వద్ద ఆలయ కార్యనిర్వహణాధికారి డిప్యూటీ కలెక్టర్ కె.రమేష్ నాయుడు, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ దుర్గా ప్రసాద్, పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ వేల్పుల పద్మ కుమారి, చెరువు కట్ట బజార్ వద్ద జన సేన పార్టీ నాయకులు, మండల సీఐటీయూ కార్యాలయం వద్ద సీఐటీయూ కార్యదర్శి దారా నాగేశ్వరరావు, తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ లక్ష్మి కళ్యాణి, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ గాంధీ, జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, బాలికల ఉన్నత పాఠశాలలో జెడ్పీటీసీ నాగమణి, తదితర ప్రాంతాల్లో ఆవిష్కరణలు జరిగాయి. **ఇబ్రహీంపట్నం :** డాక్టర్ నార్లతాతారావు తాప విద్యుత్ కేంద్రములో చీఫ్ ఇంజినీర్ పి. నవీన్ గౌతమ్ జాతీయజెండాను ఆవిష్కరించారు. **భవానీపురం :** విజయవాడ విద్యాధరపురం 39వ డివిజన్‌లోని మానసిక బుద్ధి మాంద్యం కలిగిన విద్యార్థుల భవిత్ స్పెషల్ నీడ్ చైల్డ్ డెవలప్మెంట్ సెంటర్‌లో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తొలుతగా వాసవీ క్లబ్ సూపర్ స్టార్ విద్యాధరపురం సభ్యులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. **జగ్గయ్యపేట :** ఎందరో మహానుభావుల త్యాగాల ఫలితంగా సాధించుకున్న స్వాతంత్ర్య ఫలాలు భావితరాలకు స్ఫూర్తిదాయకమని ప్రభుత్వవిప్, శాసనసభ్యులు సామినేని ఉదయభాను అన్నారు. 75వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల, బాలుర హై స్కూల్స్ మరియు జగ్గయ్యపేట మున్సిపల్ కార్యాలయం, మార్కెట్ యార్డు, ఎస్ జీ ఎస్ కళాశాల నందు జరిగిన గణతంత్ర వేడుకలలో ప్రభుత్వవిప్, శాసనసభ్యులు సామినేని ఉదయభాను ముఖ్య అతిథులుగా పాల్గొని జాతీయ పతాక ఆవిష్కరణ చేశారు. **విజయవాడ :** చిత్త రంజన్ గ్రేడ్-2 శాఖ గ్రంథాలయం సత్య నారాయణ పురంలో వేడుకలు నిర్వహించారు. గ్రంథాలయ అధికారి పి. సంపత్ కుమార్ పతాక ఆవిష్కరించారు. సీనియర్స్, జూనియర్స్ విద్యార్థులకు దేశ భక్తి గీతాలలో నిర్వహించిన పోటీల్లో విజేతలకు బహుమతులందజేశారు.



స్మృతి వనంలో వేడుకలు



సత్యనారాయణపురం గ్రంథాలయంలో...

కేంద్రం విధానాలకు నిరసనగా ట్రాక్టర్ల ర్యాలీ

ప్రజాశక్తి-ఉయ్యూరు : కేంద్రలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం రైతు, ప్రజావ్యతిరేక విధానాలు అవలంబిస్తుందని మాజీ మంత్రి, ఆంధ్రప్రదేశ్ సంయుక్త కిసాన్ మోర్చా కన్వీనర్ వడ్డే శోభ నాద్రీశ్వరరావు ఆరోపించారు. బీజేపీ ప్రభుత్వ ప్రజా, రైతు వ్యతిరేక విధానాలను వ్యతి రేకిస్తూ సంయుక్త కిసాన్మోర్చా, రైతు సంఘాల సమన్వయ సమితి, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఉయ్యూరులో శుక్రవారం ట్రాక్టర్లు, మోటార్సైకిళ్ల భారీ ర్యాలీ నిర్వహించారు. వీరమ్మ తల్లి ఆలయం వద్ద అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి వినతిపత్రం సమర్పించారు. ఆలయం వద్ద నుంచి ప్రారంభించిన ర్యాలీ ప్రధాన రహదారి, బస్ స్టాండ్ సెంటర్ నుంచి తోట్లవల్లూరు రోడ్డు, శివాలయం రోడ్డు మీదుగా తిరిగి ఆలయ ప్రాంగణానికి చేరుకుంది. ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ స్వామినాథన్ కమి టీ సిఫార్సుల ప్రకారం అన్ని పంటలకు చట్టబద్ధత మద్దతు ధర ప్రకటించి అమలు చేయాలన్నారు. రైతులు, కౌలు రైతులకు ఒకేపర్యాయం అన్నిరకాల పంటరుణాలు ర ద్దుచేయాలన్నారు. సమగ్ర పంటల బీమా పథకం అమలుచేసి, రైతుల ఆత్మహత్యలు ఆపాలన్నారు. రైతుసంఘం అఖిలభారత సభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే వీవీ ప్రసాద్, కౌలురైతు సంఘం ప్రధానకార్యదర్శి జమ లయ్య, కౌలు రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎం హరిబాబు, కె శివనాగేంద్రం, సీపీఐ నాయకుడు ఆజా ద్. తెలుగు రైతు నాయకుడు కాకాని శ్రీనివాసరావు, ఎస్వీ కష్టారావు, వెంకటరెడ్డి, కుటుంబరావు, కపిళేశ్వరపురం సర్పంచ్ వెంకటేశ్వరరావు, జబర్లపూడి సర్పంచ్ ప్రసాద్ పలువురు రైతులు, కార్మిక సంఘాల నాయకులు, కార్మికులు ర్యాలీలో పాల్గొన్నారు.



ట్రాక్టర్ల ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం



బహుమతులు అందజేసి అభినందిస్తున్న బుద్ధప్రసాద్

విజేతలకు బహుమతులు

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ గాంధీ క్షేత్రంలో గాంధీ క్షేత్ర అభివృద్ధి కమిటీ గ్రామీణ యువజన వికాస సమితి దివిసీమ లలిత కళా సమితి సంయుక్త ఆధ్వర్యంలో దేశభక్తి పాటల పోటీలు, పద్యేళ్ల లోపు చిన్నారులకు దేశభక్తుల వేషధారణ పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమానికి మాజీ ఉపసభాపతి మండలి బుద్ధ ప్రసాద్ ముఖ్యఅతిథిగా పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ యువజన వికాస సమితి అధ్యక్షులు మండలి వెంకట్రావు, దివిసీమ లలిత కళా సమితి కార్యదర్శి కూన ప రెడ్డి, చంద్రశేఖర రావు, గాంధీ క్షేత్రం అభివృద్ధి కమిటీ కార్యదర్శి మతి శ్రీనివాసరావు, టిడిపి తెలుగు మహిళ నియోజకవర్గ అధ్యక్షురాలు కనకదుర్గ పాల్గొన్నారు

గన్నవరం వాకర్స్ అసోసియేషన్‌కు బహుమతులు

ప్రజాశక్తి-గన్నవరం : అనేక సేవా కార్యక్రమాలకు గాను గన్నవరం వాకర్స్ అసోసియేషన్ కు జిల్లా స్థాయి అవార్డులు లభించాయని ఆ సంస్థ అధ్యక్షులు మడుపల్లి బాలకృష్ణ మూర్తి తెలిపారు. గన్నవరం బాలుర క్రీడా మైదానంలో అభినందన సభ జరిగింది. ఈ సందర్భంగా బాల కృష్ణ మూర్తి మాట్లాడుతూ తాము నిర్వహించిన వైద్య, ఆరోగ్య క్యాంపులకు వాకర్స్ ఇంటర్నేషనల్ ఈ అవార్డులు ప్రకటించి, వాటిని బహూకరించిందని తెలిపారు. జిల్లా స్థాయిలో, బెస్ట్ బ్లడ్ క్యాంప్, బెస్ట్ ప్రాజెక్ట్, బెస్ట్ కాలెండర్ ఈవెంట్స్, బెస్ట్ పూర్ ఫీడింగ్ టు చిల్డ్రన్స్, బెస్ట్ వాకింగ్ ట్రాక్ కు సంబంధించి అవార్డులు వచ్చాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో నిడమర్తి నాగేశ్వరరావుతోపాటు, ఎయిర్ పోర్ట్ మాజీ డైరెక్టర్ ముక్కామల సుబ్బారావు, వి.కే.ఆర్. కళాశాల ప్రిన్సిపాల్ డి.శ్రీనివాసరావు, వాకర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ప్రసాదరావు పాల్గొన్నారు.

దళితులు, మైనార్టీలపై దాడులు దుర్మార్గం

ప్రజాశక్తి-ఉయ్యూరు : మోడీ ప్రభుత్వం వచ్చిన తరువాత మతపరంగా విభజన చేస్తూ అనేక చోట్ల దళితులపై మైనారిటీలపై దాడులు చేయడం దుర్మార్గ మని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్ రఘు అన్నారు. శుక్రవారం ఉయ్యూరు లోని నాగళ్ల రాజేశ్వ రమ్మ జానకి రామయ్య విజ్ఞాన కేంద్రంలో సోషలిస్ట్ విప్లవ రథసారథి వివి లెనిన్ శత వర్ధంతి సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కార్పొరేట్ సంస్థల ఆధిపత్యంతో కేంద్ర ప్రభుత్వం మతతత్వ సిద్ధాంతాలను ప్రజలపై రుద్దుతుందన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలను సమర్థవంతంగా ఎదుర్కోవాలంటే వర్గ పోరాటాలు బలోపేతం చేయాలని ఆయన అన్నారు. కె శివ నాగేంద్రం అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో మొదటిగా జిల్లా కార్యదర్శి నరసింహారావు లెనిన్ చిత్ర పటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ప్రజాశక్తి బుక్ హౌస్ ఎడిటర్ ఎస్ వెంకట్రావు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఆర్. రఘు

'బాబు ష్యూరిటీ' కరపత్రాల పంపిణీ



కార్యక్రమంలో పాల్గొన్న వెనిగండ్ల రాము, టిడిపి నాయకులు

ప్రజాశక్తి-గుడివాడ : టిడిపి ఇంఛార్జ్ వెనిగండ్ల రాము ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక 21వ వార్డులోని మందపాడులో బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమాన్ని మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, మాజీ మున్సిపల్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, అర్బన్ బ్యాంక్ చైర్మన్ పిన్నమనేని పూర్ణవీరయ్య (బాబ్జీ),జనసేన ఇన్‌చార్జి బూరగడ్డ శ్రీకాంత్‌లతో కలిసి నిర్వహించారు. కరపత్రాలు అందించి సంక్షేమ పథకాల గురించి వివరించారు. తొలుత బాబా సాహెబ్ డా॥ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళ్ళు అర్పించి, గణతంత్ర వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఐఎఫ్ఎస్ అధికారి కాకొల్లు భస్కారరావు, పట్టణ, రూరల్ మండలల అధ్యక్షులు దింట్యాల రాంబాబు, వాసే మురళీ, పట్టణ కార్యదర్శి పోలాసి ఉమామహేశ్వరరావు, ఎస్సీసెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొడాలి రామరాజు, మాజీ కౌన్సిలర్లు రేమల్లి కమలకుమారి పాల్గొన్నారు.


భాష పట్ల అవగాహన అవసరం

ప్రజాశక్తి-ఉంగుటూరు : భాషపట్ల అవగాహన అవసరమ డివైఇఓ ఇ పద్మారాణి అన్నారు. శుక్రవారం మండలంలోని మానికొండ గ్రామంలో శశిధ రూరల్ ఇంగ్లీష్ ఎంపవర్ మెంట్ ట్రస్ట్ వారు నిర్వహించిన ఆంగ్ల భాష భాషాభివృద్ధి పోటీలలో పాల్గొని విజయం సాధించిన విజేతలకు నగదు మెమొంటోలు అందజేశారు. ఈ సందర్భంగా పద్మారాణి మాట్లాడుతూ ప్రతి ఒక్క భాషా మనకు ఏదోఒక రూపంలో ఉపయోగపడుతుందని, అలాంటి భాషాభివృద్ధి కోసం పోటీలు నిర్వహించడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ 1 వెంకటేశ్వరరావు, ఎంఇఓ 2 సాంబశివరావు, ఎంపిడిఓ శేషగిరిరావు గ్రామ పంచాయతీ సర్పంచ్ నిమ్మకూరి స్వర్ణలత, పిఎసిఎస్ అధ్యక్షులు గోగినేని వెంకటేశ్వరరావు, మాజీ సర్పంచ్ నెర్సు చింతయ్య పాల్గొన్నారు.

గ్రామాల సమగ్రాభివృద్ధికి కృషి : ఎంఎల్ఎ



అవనిగడ్డ మండలంలో..



పమిడిముక్కల మండలంలో

ప్రజాశక్తి-అవనిగడ్డ : గ్రామాల సమగ్ర అభివృద్ధికి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి బాటలు వేస్తున్నారని ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు ప్రశంసించారు. శుక్రవారం మండల పరిధిలోని దక్షిణ చిరుగోలంక గ్రామంలో రూ 43.60 లక్షలతో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయ భవనాన్ని సిసి రోడ్లను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సచివాలయం నిర్మాణానికి స్థలం ఇచ్చిన సనక కుటుంబరావును ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తుంగల సుమతి దేవి, జడ్పిటిసి చింతలపూడి లక్ష్మీనారాయణ, పార్టీ నియోజక వర్గ అధికార ప్రతినిధి సింహాద్రి వెంకటేశ్వరరావు, మండల పార్టీ కన్వీనర్ రేపల్లె శ్రీనివాసరావు, మండల కోఆప్షన్ సభ్యులు షేక్ నజీర్ భాష, పులిగడ్డ సర్పంచ్ దాసరి విజయకుమార్ తదితరులు పాల్గొన్నగా గ్రామ సర్పంచ్ సనక సుబ్రమణ్యం కార్యక్రమానికి అధ్యక్షత వహించారు.

తాడంకిలో సచివాలయం, ఆర్‌బికె కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-పమిడిముక్కల : పమిడిముక్కల మండలం లోని తాడంకి గ్రామంలో సచివాలయం, రైతు భరోసా కేంద్రాలను పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ శు క్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం నవరత్నాలతో ప్రజా సంక్షేమం కోసం పాటుపడుతోం దన్నారు. మచిలీపట్నం ఎంఎల్ఎ పేర్ని నాని, సర్పంచ్ జంపాల ధనలక్ష్మి, జడ్పిటిసి ఏనుగు వెంకట రమణకుమారి, మండల తాసిల్దార్ రాజ్యలక్ష్మి, ఎంపిటీసీ సభ్యురాలు కూచిపూడి లక్ష్మి, వైయస్సార్ పార్టీ మండల అధ్యక్షులు ఎలమంచిలి గణేష్, గంజల సీతారామయ్య తదితరులు పాల్గొన్నారు.

సెంట్రింగ్ కూలిపోయి పలువురికి గాయాలు

ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్ : కృత్తివెన్ను మండలం చిన్న పాండ్రాక గ్రామంలో ఓఎంజీసీలో 20 మంది కూలీలు సెంట్రింగ్ పని చేస్తూ ఉండగా అకస్మాత్తుగా సెంట్రింగ్ కూలిపోయింది. ఈ ప్రమాదంలో కొంతమందికి స్వల్ప గాయాలు కాగా మరి కొంతమందికి తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాదం జరిగిన వెంటనే క్షతగాత్రుల బంధువులు కొంతమందిని బంటుమిల్లి ప్రైవేట్ హాస్పిటల్ కి తరలించగా మరి కొంతమందిని ఓఎన్జిసి సిబ్బంది మచిలీపట్నం ఆస్పత్రికి తరలించారు. ఘటన స్థలానికి పోలీసులు అక్కడకు చేరుకొని విచారణ చేస్తున్నారు.

28న ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి-చల్లపల్లి : పేదల కోసం ఈ నెల 28న చల్లపల్లిలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు జనసేన పార్టీ అవనిగడ్డ నియోజకవర్గ నాయకులు మాదివాడ వెంకట కృష్ణ తెలిపారు. శుక్రవారం చల్లపల్లిలోని జనసేన పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ చంద్ర రాజేశ్వరరావు వికాస కేంద్రం వద్ద ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ శిబిరంలో ప్రముఖ హృద్రోగ నిపుణులచే గుండె స్కాన్, 2డీ ఎకో, కంటి పరీక్షలు, షుగర్ పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు, కళ్లజోళ్లు పంపిణీ చేస్తామని తెలిపారు. శిబిరాన్ని చల్లపల్లి మండలంతో పాటు పరిసర గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో ప్రముఖ న్యాయవాది జనసేన నాయకులు రాయపూడి వేణుగోపాల్ చల్లపల్లి, మోపిదేవి జనసేన మండల పార్టీ అధ్యక్షులు విమల కృష్ణ, పోషడవు, రత్న గోపాల పాల్గొన్నారు

'సిద్ధం' పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-గూడూరు : రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'సిద్ధం' అనే కార్యక్రమంలో భాగంగా గూడూరు మండలంలోని వివిధ గ్రామాలలో పెడన నియోజకవర్గ ఇన్చార్జ్ ఉప్పాల రాము శుక్రవారం విస్తృతంగా పర్యటించారు. ఈ నెల 30న ఏలూరులో ఏర్పాటుచేసిన సిద్ధం అనే కార్యక్రమం గురించి గూడూరు మండలం లోని పోసినవారిపాలెం, కప్పలదొడ్డి,కోకనారాయన పాలెం, ముక్కొల్లు, ఆకులమన్నాడ గ్రామాల్లో ఏర్పాటు చేసిన సభలలో రాము పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా సిద్ధం పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గూడూరు మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు ,కార్యకర్తలు ,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

నిత్యావసరాలు అందజేత

ప్రజాశక్తి-చల్లపల్లి : స్థానిక ఇస్లాం నగరులోని మదరసాలో అరబ్బీ ఖురాన్ చదువుకుంటూ హాస్టల్లో ఉంటున్న పిల్లలకు, నిర్వాహకులకు ఐదువేల రూపాయలు విలువచేసే నిత్యవసర సరు కులను అవనిగడ్డకు చెందిన శ్రీరామా వెల్ఫేర్ సొసైటీ కన్వీనర్ తోట శ్యామ్ కిషోర్ నాయుడు శుక్రవారం అందచేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం చైతన్య వేదిక రాష్ట్ర అధికార ప్రతినిధి పఠాన్ కరీముల్లా ఖాన్, కృష్ణాజిల్లా ముస్లిం చైతన్య వేదిక ఎగ్జిక్యూటివ్ మెంబర్ అబ్దుల్ సత్తార్, మదర్సా వ్యవస్థాపకులు, నిర్వాహకులు మహమ్మద్ ఆరిఫ్ పాల్గొన్నారు

ఇఎస్ఐలో ఘనంగా గణతంత్ర వేడుకలు

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్సిటీ : విజయవాడ గుణదలలోని ఇఎస్ఐ ఆస్పత్రిలో శుక్రవారం 75వ గణతంత్ర దినోత్సవ వేడు కలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఇఎస్ఐ ఆస్పత్రి సిఎస్ఆర్ఎంఒ డాక్టర్ ఉప్పులేటి తారక ప్రసాద్ మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు. రాజ్యాంగాన్ని రూపొందించిన డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ దేశానికి చేసిన సేవలను కొని యాడారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రవికుమార్, డాక్టర్ సామ్రాజ్యం, డాక్టర్ జి.యు.వర్మ, డాక్టర్ చిరంజీవి, డాక్టర్ రాంబాబు, డాక్టర్ పద్మ, వైద్యులు, నర్సింగ్, ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.



ఐక్యత, సమిష్టి కృషితో అభివృద్ధి

ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు

ప్రజాశక్తి - విజయవాడ : ప్రజాస్వామ్యం, గణతంత్ర దినోత్సవం స్ఫూర్తితో అన్ని రంగాల్లో జిల్లా ప్రగతికి ఐక్యతతో సమష్టిగా కషిచేద్దామంటూ కలెక్టర్ ఎస్.డిల్లీరావు పిలుపునిచ్చారు. శుక్రవారం 75వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని విజయవాడ పోలీస్ పరేడ్ మైదానంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు, జాయింట్ కలెక్టర్ డా. పి.సంపత్ కుమార్, డీసీపీ వి.అజిత, సబ్ కలెక్టర్ అదితి సింగ్‌లు విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించిన అధికారులు, సిబ్బంది, వ్యక్తిగతంగా, బందంగా సామాజిక సేవలో భాగస్వాములవుతున్న విశిష్ట వ్యక్తులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఎస్.డిల్లీరావు మాట్లాడుతూ ఇటీవల భారతరత్న డా. బీఆర్ అంబేద్కర్ సామాజిక న్యాయ మహాశిల్పం ఆవిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించుకున్నామని.. ఇలాంటి పెద్ద పెద్ద కార్యక్రమాలను అన్ని శాఖల అధికారులు బంద స్ఫూర్తితో సరైన ప్రణాళికతో పనిచేసి విజయవంతం చేస్తున్నామని, మున్ముందు ఇదే విధంగా పనిచేసి జిల్లాకు మంచి పేరు తీసుకొద్దామని పేర్కొన్నారు.

ప్రశంసా పత్రాల గ్రహీతలు: విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించిన అధికారులు, సమాజ సేవలో భాగస్వాములవుతున్న వ్యక్తులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు మొత్తం 580 మందికి కలెక్టర్ ఎస్.డిల్లీరావు ప్రశంసా పత్రాలు అందజేశారు. ప్రశంసా పత్రాలు అందుకున్న వారిలో సబ్ కలెక్టర్ అదితి సింగ్, డీఆర్వో ఎస్‌వీ నాగేశ్వరరావు, తిరువూరు ఆర్‌డీవో కె.మాధవి, నందిగామ ఆర్‌డీవో పి.సాయిబాబు, శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఈవో కేఎస్ రామరావు, జిల్లా పౌర సరఫరా మేనేజర్ జి.వెంకటేశ్వర్లు, జిల్లా పౌర సరఫరాల అధికారి జి.మోహన్ బాబు, జిల్లా రిజిస్ట్రార్ వీవీవీ ప్రసాద్, పశు సంవర్ధక జేడీ డా. కె.విద్యా సాగర్, డీఎవో డా. ఎస్.నాగమణెమ్మ, డీహెచ్‌వో పి.బాలాజీ కుమార్, ఏపీ ఎంఐపీ పీడీ పి.ఎం.సుభాని, డీపీఎం డీఎంఎఫ్ విజయకుమారి, సాంఘిక సంక్షేమ అధికారి బీవీ విజయభారతి, స్త్రీ, శిశు సంక్షేమ అధికారి జి.ఉమాదేవి, యూత్ వెల్ఫేర్ ఆఫీసర్ యు.శ్రీనివాసరావు, జిల్లా క్రీడల అభివద్ధి అధికారి ఎస్‌ఏ అజీజ్, జిల్లా సైనిక సంక్షేమ అధికారి కళ్యాణ వీణ, డీఎఫ్వో ఏవీ శంకరరావు, డీటీసీ ఎం.పురేంద్ర, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఆఫీసర్ టి.శౌరి, డీఆర్‌డీఏ పీడీ కె.శ్రీనివాసరావు, జీఎస్‌డబ్ల్యూఎస్ ఆఫీసర్ కె.అనురాధ, ఎల్‌డీఎం కె.ప్రియాంక, డీపీవో జయచంద్ర గాంధీ, డ్వామా పీడీ కె.సునీత, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్‌ఈ డీవీ రమణ, జెడ్‌పీ సీఈవో వి.జ్యోతిబసు, ఆర్ అండ్ బీ ఎస్‌ఈ వీకే విజయశ్రీ, పీసీబీ ఈఈ పి.శ్రీనివాసరావు, ఇరిగేషన్ ఎస్‌ఈ టీజేహెచ్ ప్రసాద్ బాబు, పీఆర్ ఎస్‌ఈ ఎ.వెంకటేశ్వరరావు, డీఎంహెచ్‌వో డా. ఎం.సుహాసిని, జీజీహెచ్ సూపరింటెండెంట్ డా. వెంకటేశ్వరరావు, ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ డా. జె.సుమన్, డీఎంవో డా. వి.మోతిబాబు, లెప్రసీ, ఎయిడ్స్, టీబీ అధికారి డా. జె.ఉషారాణి, సమగ్రశిక్ష అడిషనల్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ జి.మహేశ్వరరావు, ఆర్‌ఐవో పి.రవికుమార్, నైపుణ్యాభివద్ధి అధికారి డా. పి.నరేష్ కుమార్, బీసీడబ్ల్యూఆర్‌ఈఐఎస్ ఎంజేపీఏబీ కన్వీనర్ కె.రామమోహనరావు, వీఎంసీ అడిషనల్ కమిషనర్ కేవీ సత్యవతి, వీఎంసీ అడిషనల్ కమిషనర్ కె.శకుంతల, తిరువూరు మునిసిపల్ కమిషనర్ బాలకష్ణ, వీఎంసీ చీఫ్ ఇంజనీర్ ఎం.ప్రభాకరరావు, వీఎంసీ ఈఈ ఏఎస్‌ఎన్ ప్రసాద్, సీపీవో వై.శ్రీలత, ట్రెజరీ, అకౌంట్స్ ఆఫీసర్ ఎం.హెచ్.రహమాన్, గ్రౌండ్ వాటర్ డీడీ వి.నాగరాజు, ఏపీఈడబ్ల్యూఐడీసీ ఈఈ బి.అనిల్ కుమార్, జిల్లా పరిశ్రమల అధికారి ఎ.సుధాకర్, ఏపీసీపీడీసీఎల్ ఎస్‌ఈ ఎ.మురళీమోహన్, ఏపీసీపీడీసీఎల్ ఈఈ యు.హనుమయ్య, ఐ అండ్ పీఆర్ ఆఫీసర్ యు.సురేంద్రనాథ్, వొకేషనల్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ సీఎస్‌ఎస్‌ఎన్ రెడ్డి, పీహెచ్‌ఎంఈడీ ఈఈ డి.భూషణం, ఏపీఎస్‌ఆర్‌టీసీ పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ ఆఫీసర్ ఎంవై దానం, పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ ఎస్‌వీ మోహనరావు, పబ్లిసిటీ అసిస్టెంట్ వి.వెంకటేశ్వర ప్రసాద్, ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ డీఆర్‌ఎల్ ప్రసాద్, ఏపీఐఐసీ జెడ్‌ఎం కేఎస్‌ఎస్ సీతారామ్, అగ్రికల్చరల్ మార్కెటింగ్ ఇంజనీర్ వై.శ్రీనివాసరావు, అగ్రికల్చర్ మార్కెటింగ్ డిప్యూటీ ఈఈ ఎంకేటీజీ శేషగిరిరావు, ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ డిప్యూటీ కమిషనర్ టి.రాజు, ఇన్ఫర్మేషన్ సెంటర్ జీఎం ఎ.సుధాకర్, డీసీహెచ్‌ఎస్ డా. బీసీకే నాయక్, శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎల్.రమ తదితరులు ప్రశంసా పత్రాలు అందుకున్నారు. వ్యక్తిగత కేటగిరీలో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా ఛైర్మన్ డా. సి.సమరం, వీఆర్‌ఎస్‌ఈ కాలేజీ డీన్ బి.పాండురంగరావు, సిద్దార్థ మెడికల్ కాలేజీ హెచ్‌వోడీ డా.డి.వెంకట రామయ్య, సిద్దార్థ మెడికల్ కాలేజీ ఎనర్జీ మెడిసిన్ అసోసియేట్ ప్రొఫెసర్ డా. కేఏఎస్ నూరుల్లా, జన్ శిక్షణ్ సంస్థాన్ డైరెక్టర్ ఎ.పూర్ణిమ, రైతు సాధికార సమగ్ర ఎన్‌ఎఫ్‌ఏ సీహెచ్ అంజిరెడ్డి, పి.భువనచంద్ర (మాస్టర్ ఆఫ్ గుడ్ హ్యాండ్ రైటింగ్) తదితరులు అందుకున్నారు. స్వచ్ఛంద సంస్థల నుంచి ఎ.రమేష్ (ఫోరమ్ ఫర్ చైల్డ్‌రైట్స్), కె.ప్రకాష్ కుమార్ (బర్డ్స్ ఆర్గనైజేషన్), వి.లక్ష్మీనారాయణ (లీలావతి పబ్లిక్ స్కూల్), బి.జ్యోతిలాల్ నాయక్ (సోషల్ వర్కర్), ఎస్.జోసెఫ్ డోనాల్డ్ (నవజీవన బాల భవన్), జిజ్ఞాస భార్గవ్ (సోషల్ వర్కర్), సంయుక్త ఫౌండేషన్‌లకు ప్రశంసా పత్రాలు లభించాయి.



ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డిల్లీరావు నుండి ప్రశంసా పత్రాలు అందుకుంటున్న పలు శాఖల్లోని అధికారులు

సమన్వయంతో పనిచేసి

జిల్లా సమగ్రాభివృద్ధి సాధిద్దాం

- 75వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో కృష్ణా జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : జిల్లా అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ, ఇందులో ప్రతి ఒక్కరూ భాగస్వాములై జిల్లా సమగ్ర అభివద్ధికి సహకరించాలని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు పేర్కొన్నారు. 75 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు కష్ణాజిల్లా ముఖ్య కేంద్రం మచిలీపట్నంలో శుక్రవారం స్థానిక పోలీస్ పెరేడ్ గ్రౌండ్స్ లో జిల్లా అధికార యంత్రాంగం ఎంతో ఘనంగా నిర్వహించింది. ఈ వేడుకలలో జిల్లా కలెక్టర్ పి రాజాబాబు ముఖ్యఅతిథిగా పాల్గొని జాతీయ జెండా ఆవిష్కరించి, పోలీసు గౌరవ వందనం స్వీకరించారు. జిల్లా ఎస్పీ పి జాషువా, జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ, ఏ ఎస్ పి శ్రీహరిబాబు లతో కలిసి కలెక్టర్ స్వేచ్ఛ స్వాతంత్రాలకు ప్రతీకగా పావురాలను ఎగురవేశారు. అలాగే వివిధ ప్రభుత్వ శాఖలు తమ ప్రగతిని తెలియజేస్తూ శకటాలు ప్రదర్శించాయి. ఈ సందర్భంగా జిల్లాలో జరుగుతున్న వివిధ అభివద్ధి సంక్షేమ కార్యక్రమాలు కలెక్టర్ వివరించారు. జిల్లాలో రైతుల సంక్షేమానికి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు కలెక్టర్ వివరిస్తూ జిల్లాలో ఈ ఏడాది బ్యాంకుల ద్వారా రైతులకు 4344.80 కోట్ల రూపాయల పంట రుణాలు, 2513 కోట్ల రూపాయలు కాల పరిమితి రుణాలు అందించినట్లు తెలిపారు. జిల్లాలో వైయస్సార్ రైతు భరోసా –పీఎం కిసాన్ పథకం కింద పంట పెట్టుబడిగా రైతులకు గత నాలుగున్నర ఏళ్లలో 1006 కోట్ల రూపాయలు అందించామన్నారు. వివిధ పాఠశాలల విద్యార్థులు దేశభక్తిని పెంపొందించే విధంగా ప్రదర్శించిన సాంస్కతిక కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి. ఈ వేడుకలలో వివిధ ప్రభుత్వ శాఖలు స్టాల్స్ ఏర్పాటు చేసి, వారు అమలు చేస్తున్న అభివద్ధి సంక్షేమ కార్యక్రమాల వివరాలు ప్రదర్శించారు. వివిధ ప్రభుత్వ శాఖలలో ఉత్తమ సేవలందించిన 504 మంది అధికారులు ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు కలెక్టర్ అందజేశారు.పోలీస్ కవాతుకు పి. కష్ణంరాజు పెరేడ్ కమాండర్ గా వ్యవహరించారు. డిఆర్వో పెద్ది రోజా, ఆర్డిఓ ఎం. వాణి కార్యక్రమాల నిర్వహణ పర్యవేక్షించారు. ఈ వేడుకల్లో మచిలీపట్నం శాసనసభ్యులు మాజీ మంత్రి పేర్ని వెంకట్రామయ్య (నాని), తదితరులు ఈ వేడుకల్లో పాల్గొన్నారు.పర్మినెంట్ లోక్ అదాలత్ చైర్మన్ కె వి.రామకష్ణయ్య, అధికారులు పాల్గొన్నారు.

పాఠశాల విద్యాశాఖ సమగ్ర శిక్ష శకటానికి ప్రథమ బహుమతి

75వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా జిల్లా కేంద్రం మచిలీపట్నంలోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్స్ లో నిర్వహించిన జిల్లా స్థాయి వేడుకల్లో వివిధ సంక్షేమ అభివద్ధి పథకాలను వివరిస్తూ వివిధ ప్రభుత్వ శాఖలు ప్రదర్శించిన శకటాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ప్రదర్శించిన శకటాలలో పాఠశాల విద్యాశాఖ సమగ్ర శిక్షకు ప్రథమ బహుమతి లభించింది. అదేవిధంగా జిల్లా మహిళాభివద్ధి శిశు సంక్షేమ శాఖ శకటానికి ద్వితీయ, రెవిన్యూ, సర్వే భూమి రికార్డుల శాఖకు తతీయ బహుమతులు లభించాయి.

స్టాల్స్ ప్రదర్శనలో జిల్లా వ్యవసాయ శాఖకు ప్రథమ బహుమతి

గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా స్థానిక పోలీస్ పెరేడ్ గ్రౌండ్స్ లో జరిగిన జిల్లా స్థాయి వేడుకల్లో రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ వివిధ ప్రభుత్వ శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్ ను జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు జిల్లా ఎస్పీ పి. జాషువా, జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మలతో కలిసి స్టాల్స్ ను సందర్శించారు. ప్రదర్శనలో జిల్లా వ్యవసాయ శాఖ ప్రథమ బహుమతి పొందింది. అదేవిధంగా జిల్లా గ్రామీణ అభివద్ధి సంస్థకు ద్వితీయ, పశుసంవర్ధక శాఖకు తతీయ బహుమతులు లభించాయి. ఈ క్రమంలో జిల్లా కలెక్టర్ అర్హులైన దివ్యాంగులకు 3 టచ్ ఫోన్లు, 2 లాప్ టాప్ లు, 7 మూడు చక్రాల సైకిళ్ళు, 10 వినికిడి యంత్రాలు, ఒక జత చంక కర్రలు, రెండు వీల్ చైర్స్ ఉచితంగా పంపిణీ చేశారు. జిల్లా రెవెన్యూ అధికారిణి పెద్ది రోజా, బందరు, గుడివాడ, ఉయ్యూరు డివిజన్ల ఆర్డీవోలు ఎం వాణి, పి పద్మావతి, డి రాజు, విభిన్న ప్రతిభావంతుల, హిజ్రాల వయోవద్ధుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు వాడ్రేవు కామరాజు, మున్సిపల్ కమిషనర్ చంద్రయ్య, జెడ్పి సీఈవో జ్యోతిబసు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు. రిపబ్లిక్ డే దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఉప్పాల హారిక శుక్రవారం జిల్లా పరిషత్ ఆవరణలో జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చైర్పర్సన్ మాట్లాడుతూ నేడు మనం స్వేచ్ఛ వాయువులు పీలుస్తున్నామంటే ఆ మహనీయుడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ప్రసాదించిన రాజ్యాంగమే కారణమన్నారు 1950 జనవరి 26 నుండి భారత రిపబ్లిక్ అమల్లోకి వచ్చింది ఆయన ఆశయాలకు అనుగుణంగా అంకిత భావంతో పనిచేయాలని అన్నారు. జడ్పీ సీఈవో జ్యోతి బసు, జడ్పీ ఉద్యోగులు పాల్గొన్నారు.



గౌరవ వందనం స్వీకరిస్తున్న కలెక్టర్, ఎస్పి



స్టాల్స్ పరిశీలిస్తున్న కలెక్టర్, ఎస్పి, అధికారులు

రాజ్యాంగం అమల్లోకి వచ్చిన తేదీనే గణతంత్ర దినోత్సవం : జెసి

గణతంత్ర దినోత్సవం స్వతంత్ర భారతదేశ చరిత్రలో 1947 ఆగస్టు 15 తరువాత మరో అత్యంత చారిత్రాత్మకమైన రోజు జనవరి 26, 1950వ సంవత్సర మని భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిన తేదీని గణతంత్ర దినోత్సవంగా మనమంతా గౌరవిస్తామని జిల్లా జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ తెలిపారు. శుక్రమం ఆమె స్థానిక కలెక్టరేట్ లో గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించారు. ప్రాంగణంలో ఉన్న తెలుగుతల్లి విగ్రహాల వద్ద పుష్పాంజలి ఘటించి నివాళి అర్పించారు. వేడుకల్లో డిఆర్ఓ పెద్ది రోజా తదితరులు పాల్గొన్నారు. అలాగే 75 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కోర్టు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వేడుకల్లో జిల్లా ప్రధాన న్యాయమూర్తి అరుణ సారిక జాతీయ జండా ఆవిష్కరించారు. పలువురు న్యాయమూర్తులు, న్యాయవాదులు పాల్గొన్నారు.





504 మంది అధికారులు, ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందజేత

75వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరిం చుకుని జిల్లాలో వివిధ ప్రభుత్వ శాఖలలో ఉత్తమ సేవలం దించిన 504 మంది అధికారులు,మరియు ఉద్యోగులకు, శుక్రవారం జిల్లా పోలీస్ పెరేడ్ మైదానంలో ఏర్పాటు చేసిన వేడుకలలో జిల్లా కలక్టర్ పి.రాజబాబు,జిల్లా ఎస్పీ పి.జాషువా,జిల్లా జాయింట్ కలెక్టర్ గీతాంజీలి శర్మ లు ప్రశంసా పత్రాలు అందజేశారు.



కలెక్టర్ రాజాబాబు నుంచి ప్రశంసాపత్రాలు అందుకుంటున్న అధికారులు



చల్లపల్లిలో కెడిసిసి బ్యాంకు నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి-చల్లపల్లి : సహకార వ్యవస్థ ద్వారా రైతులకు అండగా నిలుస్తున్నట్లు కేడీసీసీ బ్యాంకు ఛైర్ పర్సన్ తాతినేని పద్మావతి అన్నారు. శుక్రవారం చల్లపల్లిలో రూ. కోటి 61 లక్షల 50 వేలతో నూతన కేడీసీసీ బ్యాంకు చల్లపల్లి శాఖ నిర్మాణానికి పద్మావతి శంకుస్థాపన చేశారు. జగన్మోహనరెడ్డి ప్రోత్సాహంతో జిల్లాలో కేడీసీసీబీ శాఖలకు, పీఏసీఎస్ కార్యాలయాలకు నూతన భవనాలు, గిడ్డంగులకు నూతన భవనాలు నిర్మిస్తున్నట్లు తెలిపారు. కృష్ణా సహకార కేంద్ర బ్యాంక్ సీఈవో శ్యామ్ మనోహర్, అడిషనల్ జనరల్ మేనేజర్ సూర్యప్రకాశరావు, చల్లపల్లి సర్పంచ్ పైడిపాముల కష్ణకుమారి, సహకార క బ్యాంక్ డైరెక్టర్ పడమటి సుజాత, చల్లపల్లి బ్రాంచ్ మేనేజర్ యలవర్తి నగరాజుకుమారి తదితరులు పాల్గొన్నారు.



పాఠశాలకు కంప్యూటర్ బహూకరణ

ప్రజాశక్తి-ఉయ్యూరు : పట్టుదల, క్రమశిక్షణతో కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకుని తలితండ్రులు, పాఠశాలకు పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని టీడీపీ అధికార ప్రతినిధి, ఎన్ఆర్ఐ లీగల్ అడ్వయిజర్ గొట్టిపాటి వెంకట రామకష్ణప్రసాద్ అన్నారు. గణతంత్రదినోత్సవం పుర స్కరించుకుని శుక్రవారం ఆకునూరు ప్రభుత్వఉన్నత పాఠశాలలో జరిగిన వేడుకలో ఆయన పాల్గొని ఎన్ఆర్ఐ అకాడమి తరపున పాఠశాలకు కంప్యూటర్ అందజేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ పాఠశాల, జూనియర్ కళాశాలలో పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రోత్సాహక నగదు బహుమతిగా రూ. 5వేలు అం దజేయనున్నట్టు ప్రకటిం చారు. సర్పంచ్ గోలి వసంతకుమార్ మాట్లాడుతూ ప్రసుత పరిస్థితుల్లో సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చు కుని నాణ్యమైన విద్యనభ్యసించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని విద్యా ర్థులకు సూచించారు. ప్రధానోపాధ్యాయిని ఎన్ సలోమి, మాజీ ఉపసర్పంచ్ కాకాని వరప్రసాద్, కాకాని శ్రీనివా సరావు, జూనియర్ కళాశాల మొదటి బ్యాచ్ విద్యార్థి సురేంద్రనాథ్ బెనర్జీ పాల్గొన్నారు.



కంప్యూటర్ బహూకరిస్తున్న దృశ్యం

టిడిపికి యువతే బలం : యార్లగడ్డ

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం నియోజకవర్గ కార్యాలయంలో గన్నవరం తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇంచార్జి యార్లగడ్డ వెంకట్రావు నియోజక వర్గ తెలుగు యువత ఆధ్వర్యంలో నిర్వహించబోయే "గన్నవరం యువదళం" కార్యమానికి లోగో, టి– షర్టు శుక్రవారం ఆవిష్కరించారు. టీడీపీకి యువత బలమైన శక్తి అన్నారు. రానున్న రోజుల్లో తెలుగుదేశం పార్టీ విజయా నికి కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

గాంధీ విగ్రహావిష్కరణ

ప్రజాశక్తి-హనుమాన్‌జంక్షన్ ::మహాత్మాగాంధీ అడుగు జాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలని, స్వాతంత్ర్య పోరాటంలో ఆయన పాత్ర మరువ లేనిదని ప్రముఖ వైద్యులు దుట్టా రామ చంద్రరావు అన్నారు. శుక్రవారం మానవత స్వచ్ఛంద సేవా సంస్థ హనుమాన్ జంక్షన్ ఏలూరు రోడ్‌లోని కార్యాలయం ఆవరణలో వివి సత్యనారాయణ ఏర్పాటు చేస్తున్న మహాత్మాగాంధీ విగ్రహాన్ని దుట్టా ఆవిష్కరించారు. మహాత్మాగాంధీ లాంటి గొప్పవ్యక్తి విగ్రహాన్ని సత్యనారాయణ తన స్వంత నిధులతో ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. అనంతరం మానవత స్వచ్ఛంద సేవా సంస్థ శాఖ వారికి లక్ష రూపాయలు విరాళం అందజేశారు. 75వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా జాతీయజెండాను ఆవిష్కరించి గౌరవవందనం చేశారు. గొలుసు శివ భరత్ రెడ్డి,మానవత స్వచ్ఛంద సేవా సంస్థ రాష్ట్ర చైర్మన్, మారుబోయిన కోటేశ్వరరావు, అధ్యక్షులు కూరేళ్ల సుభాచారి, సెక్రటరీ నారాయణరావు పాల్గొన్నారు.



గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న దుట్టా

అసమానతల్లేని సమాజాన్ని నిర్మిద్దాం

- రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడతామని ప్రతినబూనిన కవులు
- ఉత్తేజకరంగా కవి గాయక సమ్మేళనం



కవిత వినిపిస్తున్న ఆంజనేయరాజు

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: రిపబ్లిక్ డే సందర్భంగా విజయవాడలోని ఎంబి విజ్ఞాన కేంద్రంలో సాహితీ స్రవంతి ఆధ్వర్యంలో భారత రాజ్యాంగం - మౌలిక విలువలు అనే అంశంపై లౌకిక కవనం పేరుతో శుక్రవారం నిర్వహించినకవి గాయక సమ్మేళనం ఉత్తేజకరంగా జరిగింది. కవి గాయక సమ్మేళనంలో కవులు, గాయకులు ఉత్సాహంగా పాల్గొని తమ స్వీయ కవితలు, పాటలు వినిపించారు. కవి సరికొండ నరసింహారాజు అధ్యక్షతన లౌకిక కవనం ప్రారంభమైంది. కవులు ఆంజనేయరాజు, బివి శివ ప్రసాద్, పిసి రామలింగారెడ్డి, ఆలపాటి సత్యవతి, దుర్గా ప్రసాదరావు, అవుల బసప్ప, మరియాపీటర్, మల్యాద్రిలు కవితలు చదివారు. అనిల్, రమణ అభ్యుదయ గీతాలు ఆలపించారు. కథా రచయిత్రి కె.ఉషారాణి , కవి చలపాక ప్రకాశం స్ఫూర్తిదాయక సందేశం అందించారు. అసమానతలు లేని సమాజాన్ని నిర్మించాలని, రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడతామని కవులు ప్రతినబూనారు. ప్రముఖులు గోళ్ళ నారాయణరావు మాట్లాడుతూ సరైన సందర్భంలో ఈకార్యక్రమం జరుగుతుందని, దేశంలో లౌకిక స్ఫూర్తిని పొంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రముఖ స్త్రీ వాద రచయిత్రి మందరపు హైమావతి మాట్లాడుతూ మతం వ్యక్తిగతమని పేరుకే ఈదేశంలో ప్రజాస్వామ్యం కొనసాగుతుందన్నారు. ప్రశ్నిస్తే చైతన్యం కలుగుతుందని ప్రశ్నిస్తేనే మార్పు సాధ్యమన్నారు. యంబివికె బాధ్యులు తులసీరావు మాట్లాడుతూ ప్రమాదంలో ప్రజాస్వామ్యం ఉందని మాట్లాడటానికే భయం కలిగేలా పాలన చేస్తున్నారన్నారు. అనంతరం జరిగిన రెండవ సెషన్‌లో కవయిత్రి అమూల్య చందూ అధ్యక్షతన జరిగిన సభలో కవులు వడ్లాది లక్ష్మీ సుభద్ర బొప్పర రాము, కోగిల రాజశేఖర్, దివ్వెల వెంకట నరసయ్యలు కవితలు చదివారు. సీనియర్ జర్నలిస్టు గంటా విజయకుమార్, ఉన్నవ విజయకుమార్‌లు సందేశం ఇచ్చారు. సాయంత్రం జరిగిన చివరి సెషన్‌లో కవి అనిల్ డాని, కె.ఎక్స్ రాజు, తంగిరాల సోని, శిఖా ఆకాష్‌లు కవి సమ్మేళనం నిర్వహించారు. గాయకులు గద్దం విజయరావు, అప్పన్నలు అభ్యుదయ గేయాలు ఆలపించారు. కవులు మాచిరాజు మీనాకుమారి, శేషమాంబ, మేడిశెట్టి యోగేశ్వరరావు, పోడవరపు రూప, అవిర్నేని వెంకటేశ్వరరావు, కె.జయశ్రీ, రాధాకృష్ణ, తుమ్మల స్నిగ్ధ మాధురి, తదితరులు కవితలు చదివారు. ఆత్మీయ సందేశాలను సాహితీ స్రవంతి రాష్ట్ర ఉపాధ్యక్షులు పిల్లా కుమారస్వామి, బండ్ల మాధవరావు, డాక్టర్ గుమ్మా సాంబశివరావు, ఆత్మీయ సందేశాలను ఇచ్చారు. అనంతరంకవి సమ్మేళనంలో పాల్గొన్న కవులకు, గాయకులకు పుస్తకాలు, ప్రశంసాపత్రాలు అందచేశారు.



కళా నగర్లో వేడుకలు

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు స్థానిక విజయవాడ కళానగర్ ప్రాంతంలో ఘనంగా జరిగాయి. కళానగర్ పెద్దలు సిఐటియు నాయకులు పి పోతురాజు జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐటియు విజయవాడ తూర్పుసిటీ అధ్యక్షులు రాజు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు కుమార్ స్వామి, శ్రీను, కోటి, లక్ష్మయ్య, సాయి, ఏసుబాబు, సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

రేషన్ బియ్యం స్వాధీనం

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: ఇబ్రహీంపట్నం మండలం డిప్యూటీ తాసిల్దారు రామకష్ణ మరియు విజిలెన్స్ సిబ్బంది తో జరిపిన తనిఖీల్లో కిలేశపురం గ్రామ శివార్లలో కోళ్ల ఫారం లో 50 కేజీలు బరువు కలిగిన 14 బస్తాలు రేషన్ బియ్యాన్ని అక్రమంగా కలిగి ఉండడాన్ని గుర్తించి వాటిని సీజ్ చేసి, యజమాని అయిన చల్లా సురేష్ ను అదుపులోకి తీసుకొని తదుపరి చర్య నిమిత్తం ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ కు అప్పగించారు. ఎస్సై ధర్మరాజు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పోలీస్‌స్టేషన్ సందర్శన

ప్రజాశక్తి-రెడ్డిగూడెం: మైలవరం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గా నూతన బాధ్యతలు చేపట్టిన కె కిషోర్ బాబు శుక్రవారం నాడు రెడ్డిగూడెం పోలీస్ స్టేషన్ ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికల బదిలీలలో భాగంగా మైలవరం రావడం జరిగిందని తెలిపారు. అందరం కలిసికట్టుగా మంచి సమాజం కోసం పనిచేద్దామని అన్నారు.

గెలాక్సీ 24కు రికార్డు స్థాయిలో ప్రీ బుకింగ్స్

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: అతిపెద్ద ఎలక్ట్రానిక్స్ కంపెనీ శాంసంగ్ గెలాక్సీ ఎస్ 24 సిరీస్ ప్రీ బుకింగ్స్‌కు విశేష స్పందన లభించిందని సంస్థ బిజినెస్ వైస్ ప్రెసిడెంట్ రాజు పుల్లన్ తెలిపారు. ఎం.జి.రోడ్డులోని శాంసంగ్ షోరూమ్‌లో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలను తెలియచేశారు. ఈ నెల 18 నుండి ప్రీ బుకింగ్స్‌కు ప్రారంభించగా రికార్డు స్థాయిలో బుకింగ్స్ చేసుకున్నారని తెలిపారు. శాంసంగ్ ఆవిష్కరించిన ప్రతి స్మార్ట్‌ఫోన్‌కు వినియోగదారుల వద్ద నుండి అపూర్వ స్థాయిలో స్పందన లభిస్తుందని రానున్న కాలంలో మరిన్ని నూతన ఉత్పత్తులను తీసుకురానున్నట్లు తెలిపారు.

గుర్తుతెలియని మృతదేహం లభ్యం

ప్రజాశక్తి-వన్‌టౌన్

ప్రకాశం బ్యారేజీ కృష్ణా నదిలో 70వ ఖానా వద్ద ఒక మగ వ్యక్తి చనిపోయి శవం తేలియాడుతూ కనిపించడంతో కృష్ణా కెనాల్ లాకుల నందు లస్కర్‌గా విధులు నిర్వహిస్తున్న బొమ్ము వెంకట నారాయణ పరిస్థితిని గమనించి వన్‌టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. సమాచారం అందుకున్న వన్‌టౌన్ మహిళా ఎస్ఐ వి. రమ్యశ్రీ సత్య సంఘటనా స్థలానికి చేరుకుని కృష్ణా నదిలో తేలియాడుతున్న గుర్తు తెలియని శవాన్ని ఒడ్డుకు చేర్చి పరిశీలించగా చనిపోయిన వ్యక్తి సుమారు 20 నుండి 25 సంవత్సరాలు వయస్సు కలిగి, ఎత్తు సుమారు 5.1, నలుపు రంగు దుస్తులు ధరించి వున్నాడు. మృతదేహాన్ని ఆచూకీ కనుగొనుటకు ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీలో భద్రపరిచారు.

రాజ్యాంగ పరిరక్షణకు ఏకం కావాలి

లెనిన్ శత వర్థంతి కార్యక్రమంలో వక్తలు



మాట్లాడుతున్న న్యాయవాది సుంకర రాజేంద్రప్రసాద్

ప్రజాశక్తి-విజయవాడ: కేంద్రంలోని మతోన్మాద బిజెపి-మోడీ ప్రభుత్వ కాలంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ప్రమాదంలో పడిందని, దానిని కాపాడుకోవాల్సిన కర్తవ్యం నేడు మనందరిపై ఉందని పలువురు వక్తలు పేర్కొన్నారు. సోషలిస్టు వ్యవస్థాపకులు, మహోన్నత నేత విఐ లెనిన్ శత వర్ధంతి కమిటీ ఆధ్వర్యంలో విజయవాడలోని లెనిన్ విగ్రహం వద్ద ఆట-పాట-మాట కార్యక్రమం శుక్రవారం జరిగింది. దీనికి నిర్వాహకులు గోళ్ళ నారాయణరావు అధ్యక్షత వహించారు. ముఖ్యవక్తలుగా విచ్చేసిన సిద్దార్ధ లా కళాశాల ప్రిన్సిపాల్ దివాకర్‌బాబు మాట్లాడుతూ...లౌకిక విలువల పరిరక్షణకు ఎంతో విలువైన రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన కర్తవ్యం ఎంతైనా ఉందని అన్నారు. విభిన్న మతాలు, కులాలు, జాతులున్న ఈ దేశంలో ప్రజల మధ్య ఐక్యత పెంపొందాలని రాజ్యాంగంలో పేర్కొనడం జరిగిందని అన్నారు. కానీ ప్రస్తుతం మనుధర్మశాస్త్ర ప్రాబల్యం పెరుగుతున్న క్రమంలో కులాలు, మతాలు, జాతుల మధ్య వ్యత్యాలు పెరిగిపోతూ ఐక మత్యం దెబ్బతింటుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఐలు జాతీయ నాయకులు, ప్రముఖ న్యాయవాది సుంకర రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ...నేడు దేశంలో నడుస్తున్న మతోన్మాద బిజెపి ప్రభుత్వ కాలంలో దేశ ఐక్యత, రాజ్యాంగ విలువలు ప్రమాదంలో పడ్డాయని ఆందోళన వ్యక్తం చేశారు. మతం వ్యక్తిగత విషయం అని, కానీ నేడు బిజెపి-మోడీ పాలనలో హిందూమతం పేరుతో ప్రతి ఒక్కరిలో మత పిచ్చి ఎక్కించి, ఎక్కువ కాలం అధికారంలో ఉండవచ్చునని బిజెపి, దాని మాతృసంస్థ ఆర్ఎస్ఎస్ వ్యూహమని పేర్కొన్నారు. మతరాజ్యంలో అభివృద్ధి ఉండదని, యువత భవిష్యత్ నిర్వీర్యం అయ్యి, అంధకారం అయ్యే ప్రమాదం లేకపోలేదని , యువత నేడు ఆలోచించాలని కోరారు. ఎన్నికల వ్యవస్థను కూడా మోడీ ప్రభుత్వం భ్రష్టుపట్టిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఎన్ఎం రాష్ట్ర కార్యదర్శి ఎస్ అనిల్‌కుమార్, సీనియర్ గాయకులు ఎ జగన్, అప్పన్న, ఎపిపిఎన్ఎం రాష్ట్ర అధ్యక్షులు పి చంద్రానాయక్, నాయకులు ఆర్ పిచ్చయ్య, శర్మ, భాష తదితరులు పల విప్లవగేయాలను ఆలపించారు. ప్రజాశక్తి బుక్‌హౌస్ జనరల్‌మేనేజర్ లక్ష్మయ్య, మనోహర్‌నాయుడు, బుడ్డిగ జమిందార్ తదితరులు కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

ప్రజాశక్తి విలేకరి సురేష్‌కు మాతృ వియోగం

ప్రజాశక్తి-గుడివాడ రూరల్: గుడివాడ ప్రజాశక్తి విలేకరి కనపర్తి సురేష్ మాతృ మూర్తి కనపర్తి లక్ష్మి (64) శుక్రవారం మృతి చెందారు. గతకొంత కాలంగా ఆమె అనారోగ్యంతో బాధపడుతున్న ఆమె విజయవాడలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ తుది శ్వాస విడిచారు. ఆమె మృతదేహాన్ని కుటుంబ సభ్యులు ఆస్పత్రి నుండి



స్వగ్రామమైన గుడివాడ మండలం బిళ్లపాడు గ్రామానికి తరలించారు. సిపిఎం పట్టణ కార్యదర్శి ఆర్‌సిపి రెడ్డి, నాయకులు టి.లక్ష్మణరావు, బివి శ్రీనివాసరావు, ప్రజాశక్తి గుడివాడ డివిజన్ ఇన్చార్జి టి.జి.ప్రకాష్ గుడివాడ రూరల్ విలేకరి మోహన్‌బాబు తదితరులు సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు సానుభూతి వ్యక్తం చేశారు. ప్రజాశక్తి జనరల్ మేనేజర్ జి.శివరామకృష్ణ, ఎన్‌టీఆర్, కృష్ణాజిల్లాల కన్వీనర్ ఎం.బి.నాథన్, జిల్లా బాధ్యులు సిహెచ్.కృష్ణప్రసాద్ సంతాపం తెలిపారు. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.

మొదటిపేజీ తరువాయి

అంగన్‌వాడీల పోరాటం స్ఫూర్తిదాయకం

యల్లారాణి, జ్యోతి, ఉమాదేవి, ఎంవి సుధాకర్, కె దుర్గారావు, బోయి సత్యబాబు, ఇవి నారాయణ, కోటి, ఐబి రాజు, ఎంఎస్ పాత్రుడు తదితరులు పాల్గొన్నారు. అనంతరం సెక్టార్ వారీగా పలువురు అంగన్‌వాడీలను సన్మానించారు.

మనువాదుల నుంచి రాజ్యాంగాన్ని కాపాడుకుందాం

అనుసరిస్తోన్న రైతు, కార్మిక ప్రజా వ్యతిరేక విధానాల వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ప్రాథమిక హక్కులను ప్రభుత్వాలు కాలరాస్తున్నాయన్నారు. మోడీ ప్రభుత్వం దేశాన్ని మతపూరితం చేస్తుందని విమర్శించారు. రైతాంగానికి ముద్దతు ధర చట్టం చేస్తామన్న హామీని కేంద్ర ప్రభుత్వం ఉల్లంఘించిందన్నారు. ఎఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఓబులేసు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం రాజ్యాంగాన్ని మార్చేందుకు తీవ్ర ప్రయత్నాలు చేస్తుందన్నారు. ప్రభుత్వ రంగాలను కాపాడుకునేందుకు బిజెపిని ఓడించాలని పిలుపునిచ్చారు. సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.ఉమామహేశ్వరావు మాట్లాడుతూ దేశంలోని అన్ని వ్యవస్థలను మోడీ ప్రభుత్వం నిర్వీర్యం చేసిందన్నారు. కార్మికులను కట్టుబానిసలుగా మార్చేందుకు మోడీ నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకొచ్చిందన్నారు. దేశంలో మత సామరస్యం కాపాడుకునేందుకు ప్రజలు కదలిరావాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వై.కేశవరావు, పౌర సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి సిహెచ్.బాబూరావు, గిరిజన సంఘం రాష్ట్ర నాయకులు మంతెన సీతారాం, కౌలు రైతుల సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎం.హరిబాబు, ఐఎఫ్‌టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోలారి, భారత్ బచావో రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్ భాస్కరరావు, ఎఐసిటియు నాయకులు కిషోర్, కెవిపిఎస్ రాష్ట్ర కార్యదర్శి ఆండ్ర మాల్యాద్రి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కోట కళ్యాణ్, కౌలు రైతు సంఘం ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి సిహెచ్.సైదులు, సిఐటియు జిల్లా నాయకులు కె.దుర్గారావు, ఇ.వి.నారాయణ, ఎం.శ్రీనివాస్, ఎన్‌సిహెచ్ సుప్రజ, ఎ.కమల, బోయి సత్యబాబు, వి.బి.రాజు, ఎం.శ్రీనివాస్, ఎఐటియుసి రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎస్.వెంకటసుబ్బయ్య, నగర ప్రధాన కార్యదర్శి ఎం.సాంబయ్య, విశ్రాంత ఐఎఎస్ అధికారి శ్రీనివాసరావు, ఐఎఫ్‌టియు రవిచంద్ర పాల్గొన్నారు.

వైఎస్ఆర్, జగన్ పాలనకు ఎంతో వ్యత్యాసం

పడిందన్నారు. చంద్రబాబు వచ్చినా, జగన్ వచ్చినా ప్రాజెక్ట్ ముందుకు కదలలేదన్నారు. రైతు రారాజుగా బతికాడన్నారు. జగన్ హయాంలో పంట వేసుకోవడం దండగ అన్నట్టు తయారైందన్నారు. ప్రత్యేక హోదాపై చంద్రబాబుగానీ, జగన్‌గానీ మాట్లాడిందలేదన్నారు. రాష్ట్రానికి కనీసం మెట్రో రైల్ కూడా లేదన్నారు. టిడిపి, వైసిపిలు బిజెపికి బి టీమ్‌లా తయారయ్యాయన్నారు. అంతకుముందు ఆమె నగరంలోని ఎపిసిసి కార్యాలయంలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ వేడుకల్లో మాజీ కేంద్ర మంత్రి జెడి.శీలం, రాష్ట్ర మాజీ మంత్రి రఘువీరా రెడ్డి, కాంగ్రెస్ అధికార ప్రతినిధి తులసి రెడ్డి, ఎపిసిసి నాయకులు కొలనుకొండ శివాజీ, కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు సుంకర పద్మశ్రీ, జిల్లా నాయకులు నరహరశెట్టి నరసింహారావు పాల్గొన్నారు.

వాడవాడలా గణతంత్ర దినోత్సవ వేడుకలు

75 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు కృష్ణాజిల్లా వ్యాప్తంగా శుక్రవారం ఘనంగా జరిగాయి. జిల్లా ముఖ్య కేంద్రం మచిలీపట్నంలో పోలీస్ పెరేడ్ గ్రౌండ్స్‌లో జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు, ఎస్‌పి జాషువా తదితర జిల్లా అధికార యంత్రాంగం పాల్గొని జెండా ఆవిష్కరించారు.వివిధ రంగాల్లో ప్రతిభకనపర్చిన పలువురు అధికారులకు ఉత్తమ ప్రశంసాపత్రాలు అందించారు.

ప్రజాశక్తి-పెడన : గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని పట్టణ, రూరల్ మండలంలో జెండా పండుగను ఘనంగా నిర్వహించారు. స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద చైర్పర్సన్ కటకం నాగకుమారి, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ రాజులపాటి వాణి ఆధ్వర్యంలో జాతీయ జెండాలు ఎగరవేశారు. మార్కెట్ యార్డ్ ప్రాంగణంలో చైర్మన్ గరికపాటి చారుమతి నాయుడు అలాగే పలు ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు ఎగరవేసి జాతీయ గేయాలను ఆలపించారు. అలాగే పట్న టిడిపి పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే అభ్యర్థి కష్ణ ప్రసాద్, వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయంలో ఉప్పల రాము, మండల పరిధిలోని బల్లిపర్రు గ్రామంలో జనసేన పార్టీ కార్యాలయం వద్ద సమ్మెట బాబు జాతీయ జెండాలు ఎగురవేశారు. **ప్రజాశక్తి-అవనిగడ్డ** : స్థానిక వైసీపీ కార్యాలయం వద్ద ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు అంబేద్కర్ గాంధీ చిత్రపటాలకు పూలదండలు వేసి నివాళులర్పించి జాతీయ జెండా ఆవిష్కరించారు. ఎంపీపీ తుంగల సుమతి దేవి, జడ్పిటిసి చింతలపూడి లక్ష్మీనారాయణ, పార్టీ జిల్లా అధికార ప్రతినిధి సింహాద్రి వెంకటేశ్వరరావు, మండల పార్టీ కన్వీనర్ రేపల్లె శ్రీనివాసరావు, గ్రామ సర్పంచ్ గో గో రుముచ్చు ఉమా, తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా గాంధీ క్షేత్రంలో మాజీ ఉపసభాపతి మండలి బుద్ధ ప్రసాద్ గాంధీ విగ్రహానికి పూలదండలు వేసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మండలి వెంకట్ రామ్, జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు యా సం చిట్టిబాబు, మతి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. జనసేన పార్టీ ఆధ్వర్యంలో కోర్టు ఎదురుగా ఉన్న పార్టీ దిమ్మ వద్ద ఆ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మట్టి వెంకటేశ్వరరావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాలరావు, పార్టీ నాయకులు చిలకలపూడి పాపారావు, బచ్చు వెంకట్ నాథ్, పట్టణ పార్టీ అధ్యక్షులు రాజనాల వీరబాబు పార్టీ కార్యకర్తలు పాల్గొనగా మండల పార్టీ అధ్యక్షులు గుడివాక శేషుబాబు ఆధ్వర్యంలో అవనిగడ్డ పంచాయతీ పరిధిలోని లంకమ్మ మన్యంలో జాతీయ జెండా ఎగురవేశారు. **ప్రజాశక్తి-గుడ్లవల్లేరు** : విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించినందుకు గాను గుడ్లవల్లేరు ఎస్సై జి సత్యనారాయణకు ప్రశంసలందాయి. జిల్లా కలెక్టర్ రాజబాబు, ఎస్పీ జాషువా చేతుల మీదుగా ఎస్సై జి. సత్యనారాయణకు ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. అలాగే 75వ గణతంత్ర దినోత్సవం వేడుకలు మండలంలోని పలుచోట్ల ఘనంగా నిర్వహించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ కొడాలి సురేష్ జాతీయ జెండాను ఎగురవేసి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే తాసిల్దార్ కార్యాలయం వద్ద తాసిల్దార్ అబ్దుల్ రహిమాన్ మస్తానా , పంచాయతీ కార్యాలయం వద్ద ఎంపీడీవో దారపు శ్రీనివాస్, కార్యదర్శి నరసింహారావు జండాను ఎగరవేశారు. **ప్రజాశక్తి-గన్నవరం** గన్నవరం మండలం కేసరపల్లి గ్రామంలోని వికేఆర్ కళాశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. కళాశాల యాజమాన్య కమిటీ అధ్యక్షులు వెంకట్ మోటపర్తి చేతుల మీదుగా 62 మంది మెరిట్ విద్యార్థులకు నగదు రివార్డులను అందజేశారు. విద్యార్థినిలు ప్రదర్శించిన సాంస్కృ తిక నత్యాలు అందరిని అలరించాయి. కళాశాల ప్రిన్సిపాల్ డి. శ్రీనివాసరావు, అధ్యాపకులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-చల్లపల్లి** : భారతదేశ ఆర్థిక వ్యవస్థ బలోపేతం కావాలని ఎంపీపీ కోట విజయ రాధిక ఆకాంక్షించారు. శుక్రవారం చల్లపల్లి మండల పరిషత్ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ఎంపీడీఓ చేకు చిన్న రాట్నాలు జాతీయ పతాకం ఆవిష్కరించారు. ఎంపీటీసీలు, అధికారులు జెండా వందనం సమర్పించి దేశభక్తి గీతాలు ఆలపించారు. చల్లపల్లి పీఏసీఎస్ కార్యాలయంలో రిపబ్లిక్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. ఛైర్ పర్సన్ పాగోలు నాగ సీతా రామారావు (ఫణి), సొసైటీ సీఈఓ తోట కష్ణారావు ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరించారు. **ప్రజాశక్తి మచిలీపట్నంరూరల్** : కష్ణా విశ్వవిద్యాలయం లో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉపకులపతి ఆచార్య జి జ్ఞానమణి జాతీయ పతాకాన్ని ఎగురవేసి సందేశం ఇచ్చారు. తొలుత మహాత్మా గాంధీ, డా బి ఆర్ అంబేద్కర్ చిత్ర పటాలను పూలమాలలు వేసి నివాళులు అర్పించి ఎన్ సి సి విద్యార్థుల గౌరవవందనాన్ని స్వీకరించారు.రిజిస్ట్రార్ డా పి వీర బ్రహ్మచారి, ఫైనాన్స్ ఆఫీసర్ రతన్,ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ ప్రధాన ఆచార్యులు ఆచార్య సుందర కష్ణా, ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ విజయ కుమారీ పాల్గొన్నారు. **ప్రజాశక్తి చల్లపల్లి** : స్థానిక బస్టాండ్ సెంటర్లో స్వాతంత్ర ఉద్యమ పోరాటంలో జెండా వీరుడుగా పేరుగాంచిన తోట నరసయ్య నాయుడు శిలాఫలకం వద్ద ఎస్ ఎస్ సి హెచ్ చినబాబు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అడపా రవి, బొందలపాటి వీరబాబు, అడపా సాయిబాబుల నేతత్వంలో నిర్వహించిన కార్యక్రమంలో చల్లపల్లి పోలీస్ సిబ్బందితో పాటు స్థానిక ప్రముఖులు బొందలపాటి శివప్రసాద్, అడపా నాగేశ్వరరావు , అడపా లీలా ప్రసాద్ పాల్గొన్నారు. **ప్రజాశక్తి గూడూరు** : గూడూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గూడూరు మండల పరిషత్ అధ్యక్షులు సంగా మధుసూదనరావు, సర్పంచ్ లింగం సులోచనారాణి, కెడిసిసి బ్యాంక్ డైరెక్టర్ మోటేపల్లి రత్నారావు పాల్గొన్నారు.**ప్రజాశక్తి-మోపిదేవి** : మండల పరిధిలోని కోసూరువారిపాలెం గ్రామ సచివా లయ కార్యాలయం ఎదుట పంచాయితీ సర్పంచ్ కోసూరు అనూష జాతీయ జెండాను ఆవిష్కరించారు. అలాగే గ్రామంలోని జిల్లా పరిషత్ హై స్కూల్, మండల పరిషత్తు పాఠశాలల వద్ద నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకలలో పాల్గొన్నారు.అలాగే మోపిదేవి మండల జనసేన పార్టీ నాయకులు శుక్రవారం ప్రధాన సెంటర్లో జాతీయ జెండా ఆవిష్కరించారు. మోపిదేవి మండల పార్టీ అధ్యక్షులు పూషడుపు రత్న గోపాల్ , రాష్ట్ర సర్పంచుల సంక్షేమ సంఘం అధ్యక్షులు జనసేన పార్టీ రాష్ట్ర బీ.సీ నాయకులు చిలకలపూడి పాపారావు పాల్గొన్నారు. **పెనమలూరు** : వైయస్సార్ తాడిగడప మున్సిపాలిటీ తాడిగడప కార్మిక నగర్ 2లో. సీనియర్ కామ్రేడ్ నారి వెంకట్రావు చేతుల మీదుగా జెండా వందనం నిర్వహించారు. పెనమలూరు మండల సిఐటియు కార్యదర్శి ఉప్పాడ త్రిమూర్తులు మాట్లాడుతూ అనేకమంది త్యాగాల ఫలితంగా వచ్చిన స్వాతంత్రాన్ని మనందరం కూడా ఐకమత్యంగా కులమతాలకు అతీతంగా మనం కలసి మెలసి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో అన్నవరపు శ్రీనివాసరావు, దిశర సింహాచలం, పుసులూరి పాతాళ లక్ష్మి, ఈసం రవణమ్మ, మారోజు చిదానందం, సిహెచ్ భవాని, ఉప్పాడ ఈశ్వరి, దిసరి రవణమ్మ పాల్గొన్నారు.**ప్రజాశక్తి మచిలీపట్నం రూరల్** : మచిలీపట్నం నోబుల్ కళాశాల లో 75 వ గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు.మచిలీపట్నం మార్కెట్ యార్డ్ చైర్మన్ గాడెల్లి జేవిడ్ సొమ్యూల్ జాతీయ జెండా ను అవిష్కరించారు. రాజ్యాంగం ఆణగారిన వారికి అనేక హక్కులని ప్రసాదించిందన్నారు. ఈ కార్యక్రమంలో నోబుల్ కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎస్ జె ఎస్ ఎర్నెస్ట్, కె విజయ్ కుమార్, విశిష్ట అతిధి గా పబ్లిక్ ప్రాసిక్యూటర్ కొక్కిలిగడ్డ శరత్ కుమార్, ప్రిన్సిపాల్ డా.ఎస్ జె ఎస్ ఎర్నెస్ట్, కె విజయ్ కుమార్ ,పలువురు అధ్యాపకులు, ఆధ్యాపకేతర సిబ్బంది,విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు. ఎన్ సి సి కాడెట్స్,ఎన్ ఎస్ ఎస్ కవాతు ముఖ్య ఆకర్షణగా నిలిచింది.**ప్రజాశక్తి ఘంటసాల** : మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపిడివో టి. అనూహ్య జాతీయ పతాకాన్ని ఎగురవేయగా, ఎంపీపీ వేమూరి రజని కుమారి, ఎంపిటిసి సభ్యురాలు కొప్పుల రాములమ్మ, సచివాలయ మండల కన్వీనర్ వేమూరి ప్రవీణ్, కార్యాలయ ఉద్యోగులు, విద్యార్థులు పాల్గొన్నారు. తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ బి.రామానాయక్ జాతీయ పతాకాన్ని ఎగురవేయగా, వీఆర్వోలు, వీఆర్ఎలు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు. కొడాలిలోని మార్కెట్ యార్డు కార్యాలయం వద్ద ఏఎంసీ చైర్మన్ వేమూరి వెంకట్రావు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. మల్లాయిచిట్టూరులో సర్పంచ్ ఆవుల రేవతి - ఆవుల ధర్మ వెంకట నరసయ్య. చిట్టూర్పులో సర్పంచ్ గూడపాటి వెంకటేశ్వరరావు, కార్యదర్శి శ్రీ లక్ష్మీ కష్ణవేణి, సూరపనేనివారిపాలెం జడ్పీ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు బొకినాల కష్ణ, ఉపాధ్యాయులు పచ్చిగళ్ల ధనుంజయరావు, కొడాలిలో పంచాయతీ కార్యదర్శి సిహెచ్.వి.ఎస్. నాగమణి, పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-పెదపారుపూడి** : మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ గోగం సురేష్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎంపీడీవో. టి. సీతామహాలక్ష్మీ జెండా ఆవిష్కరణ చేశారు. వైస్ ఎంపీపీ పి.రజిన, ఎంపీటీసీ సభ్యులు వేమూరి మోహన్ తదితరులు పాల్గొన్నారు. **పజాశక్తి-పమిడిముక్కల** : మండలంలోని ఎండిఓ కార్యాలయంలో మండల పరిషత్ అధ్యక్షురాలు కాసాని వేద సుప్రజ, మండల అభివద్ధి అధికారి ఇన్చార్జి కే వెంకటేశ్వరావు, మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షులు గంజాల సీతారామయ్య, కొడమంచిలి మహేష్ జెండా ఆవిష్కరించారు. అలాగే మండల తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ రాజ్యలక్ష్మి జెండాను ఆవిష్కరించారు. **ప్రజాశక్తి-హనుమాన్‌జంక్షన్** : భారత దేశ సార్వభౌమత్వాన్ని కాపాడేందుకు పోరాడిన ఎందరో అమరవీరుల త్యాగాల ఫలితమే మన 75వ గణతంత్రదినోత్సవ వేడుకలని, ప్రతి ఒక్కరూ దేశభక్తితో మనదేశ చరిత్రను సమున్నతంగా తీర్చిదిద్దేలా మెలగాలని కష్ణామిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు, పారిశ్రామికవేత్త పుట్టగుంట సతీష్ కుమార్, ఎన్నారై తుమ్మల రాంబాబు వేర్వేరు కార్యక్రమాల్లో అన్నారు. హనుమాన్ జంక్షన్ లోని కష్ణ యూనియన్ ఆవరణలో, వీరవల్లి విజయ వారి కామధేను పాలఫ్యాక్టరీలో జాతీయజెండాను కష్ణామిల్క్ యూనియన్, చైర్మన్ చలసాని ఆంజనేయులు అవిష్కరించారు. ప్లాంట్ మేనేజర్ హరిత, క్లస్టర్ మేనేజర్ కిరణ్కుమార్, సిబ్బందితో కలిసి గౌరవవందనం చేశారు. వేలేరు



వైఎస్సార్ తాడిగడపలో...



పమిడిముక్కలలో...

జవహర్ నవోదయ విద్యాలయంలో పారిశ్రామికవేత్త పుట్టగుంట సతీష్కుమార్ జాతీయజెండాను ఆవిష్కరించి విద్యార్థులు,ఎన్సీసీ క్యాడెట్లు మార్చ్ ఫాస్ట్ కూడిన గౌరవవందనాన్ని స్వీకరించారు. నవోదయ ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, వేములపల్లి శ్రీనివాసరావు, దోనవల్లి రామారావు పాల్గొన్నారు. **ప్రజాశక్తి ఉయ్యూరు** : శుక్రవారం ఉయ్యూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రక్ష ఫౌండేషన్ చైర్మన్ పడమట సురేష్ బాబు, డిసిఎంఎస్ చైర్పర్సన్ పడమట స్నిగ్ధ పాల్గొన్నారు. ముందుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పడమట స్నిగ్ధ మాట్లాడుతూ రక్ష ఫౌండేషన్ ద్వారా పదో తరగతి చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు సాయంత్రం స్టడీ అవర్స్ ఉన్న నేపథ్యంలో వారి పరీక్షలు అయ్యేంతవరకు రోజు సాయంత్ర సమయంలో స్నాక్స్ పంపిణీ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెచ్ఎం శ్రీనివా సరావు, ఎండిఓ విమాదేవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గుడివాడ** : దేశంలో కులమతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ జరుపుకునే పండుగ భారత గణతంత్ర దినోత్సవమని డియస్పి శ్రీకాంత్ అన్నారు. శుక్రవారం స్థానిక డియస్పి కార్యాలయంలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని డియస్పి శ్రీకాంత్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిఐలు, ఎస్ఐ, ఏఎస్ఐలు సిబ్బంద పాల్గొన్నారు. అలాగే స్థానిక గుడివాడ రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో ఆర్డివో పద్మవతి ,జాతీయ జెండాను ఆవిష్కరించారు. స్థానిక పురపాలక సంఘ కార్యాలయంలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో నూతన పురపాలక సంఘంలో మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. స్థానిక ఎన్.టి.ఆర్.స్టేడియంలో మున్సిపల్ కమిషనర్ వి.మురళీకృష్ణ జాతీయ జెండాను ఆవిష్కరించి రిపబ్లిక్ డే సందేశాన్ని అందించారు. స్టేడియం మాజీ ఉపాధ్యక్షులు సంయుక్త కార్యదర్శిలు పాలేటి చంటి, ఆనంద్‌లు తొలుత ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఉత్తమ అధికారులకు ప్రశంసాపత్రాలు

ప్రజాశక్తి-గన్నవరం : ఉత్తమ యంపిడిఓగా మచిలీపట్నంలో శుక్రవారం కలెక్టర్ రాజ బాబు చే అవార్డును గన్నవరం యంపిడిఓ ఇ. సత్యకుమార్ అందుకున్నారు. అలాగే గన్నవరం సర్కిల్ పరిధిలో పనిచేస్తున్న ఏఎస్ఐ నరసింహారావుకు ఉత్తమ అధికారిగా అవార్డు లభించింది. **ప్రజాశక్తి-చల్లపల్లి** : చల్లపల్లి సబ్ డివిజన్ పశు సంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ నల్లూరి వెంకట భార్గవ, చల్లపల్లి సీఐ సీహెచ్ నాగప్రసాద్, లక్ష్మీపురం గ్రామ పంచాయతీ జూనియర్ అసిస్టెంట్ సాయి సంధ్య, చల్లపల్లి గ్రామ పంచాయతీ ఈఓ పేర్ని మాధవేంద్రరావు, మండల పరిషత్ కార్యాలయ సబ్ ఆర్డినేట్ కే.రామలక్ష్మి, మండల పరిషత్ కార్యాలయ కంప్యూటర్ ఆపరేటర్ పూసపాటి బ్రహ్మాంలు జిల్లా కలెక్టర్ పీ.రాజాబాబు చేతులమీదుగా ఉత్తమ ప్రశంసాపత్రం అందుకున్నారు. **ప్రజాశక్తి మోపిదేవి** మోపిదేవి ఎస్ఐ వీర వెంకట సత్యనారాయణ మండలంలో శాంతిభద్రతలను కాపాడటంలో విజయం సాధించినందుకు ప్రశంసా పత్రం అందుకున్నారు. **ప్రజాశక్తి-ఘంటసాల** : జిల్లా స్థాయిలో ఉత్తమ గ్రామ వ్యవసాయ సహాయకునిగా దేవరకోట రైతు భరోసా కేంద్రం గ్రామ వ్యవసాయ సహాయకుడు బండి సత్యదేవ్ ప్రశంస పత్రము అందుకున్నారు. ఈ సందర్భంగా సత్యదేవ్ ను ఏఓ కె.మురళీకష్ణ, మండలంలోని విఏఏలు అభినందించారు.


ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ మండల పరిషత్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్గా విధులు నిర్వహిస్తున్న వడ్లమూడి శశికుమార్ కు ప్రశంసా పత్రం లభించింది. ఆయన విధులలో మెరుగైన పని విధానం కనపరచడం ద్వారా 75వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రశంస పత్రాన్ని ప్రభుత్వం ప్రకటించగా శుక్రవారం మచిలీపట్నంలోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకల లో జిల్లా కలెక్టర్ రాజాబాబు చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్నారు.ఈ సందర్భంగా శశి కుమార్ ను ఎమ్మెల్యే రమేష్ బాబు ఎంపీపీ తుంగల సుమతి దేవి, జడ్పిటిసి చింతలపూడి లక్ష్మీనారాయణ, ఎంపీడీవో ఎం మరియాదేవి, ఈవోపీఆర్డీ పీ శైలజ కుమారి, మండల పరిషత్ ఏవో అత ఉలా అభినందనలు తెలిపారు. **ప్రజాశక్తి-గుడివాడ** : గుడివాడ 1టౌన్ సిఐ ఇంద్ర శ్రీనివాస్‌కు రిపబ్లిక్ దినోత్సవం సందర్భంగా కలెక్టర్ పి.రాజబాబు, ఎస్పీ జాషువ చేతుల మీదుగా ఉత్తమ ప్రసంసాపత్రాన్ని, అవార్డును అందజేసి ప్రశంసించారు. 1టౌన్ ఎస్ఐ గౌతమ్‌కు ఉత్తమ అవార్డును, స్పెషల్ బ్రాంచ్ హెడ్ కానిస్టేబుల్ ఎం. రామోహనరావుకు ఉత్తమ సేవ అవార్డును అందజేశారు.



అవార్డు అందుకుంటున్న అవనిగడ్డ ఎండిఓ సీనియర్ అసిస్టెంట్



గన్నవరం ఎఎస్ఐ నరసింహారావు



ఘంటసాల వ్యవసాయ సహాయకుడు బండి సత్యదేవ్

రాజ్యాంగం పట్ల అవగాహన ఉండాలి

విఎంసి కమిషనర్ స్వప్నిల్ దినకర్, మేయర్ రాయన భాగ్యలక్ష్మి



విద్యాసంస్థల గౌరవ వందనం స్వీకరిస్తున్న కమిషనర్ దినకర్ పుండ్కర్, మేయర్ భాగ్యలక్ష్మి, డిప్యూటీ మేయర్ బెల్లం దుర్గ

ప్రజాశక్తి - విజయవాడ : భారతదేశ 75వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన గణతంత్ర వేడుకలలో కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించగా, నగరపాలక సంస్థ జెండాను నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి ఆవిష్కరించారు. ముందుగా గాంధీజీ, భారత రాజ్యాంగ రూపకర్త డా.బి.ఆర్ అంబేద్కర్ చిత్ర పటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఎన్‌సిసి విద్యార్థుల నుండి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం విఎంసి కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురించి తెలియపరచడానికి సగర్వంగా చెప్పుకోదగ్గ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్మృతి వనం మ్యూజియం, ఎక్స్పీరియన్స్ సెంటర్ ప్రతి ఒక్కరూ ఖచ్చితంగా సందర్శించాల్సిన ప్రదేశమన్నారు. స్వచ్ఛ సర్వేక్షన్ 2023 లో ఆరో ర్యాంకు రావడం ఎంతో గొప్ప విషయమన్నారు. నగర ప్రజల సహకారంతో అధికారులు, క్షేత్ర స్థాయి సిబ్బంది, పారిశుధ్య కార్మికులందరి కషితో నగరాన్ని అభివద్ధి చేస్తున్నట్లు తెలిపారు. మేయర్ రాయన భాగ్యలక్ష్మి మాట్లాడుతూ స్వేచ్ఛ స్వాతంత్రం సాధించేందుకు ప్రాణ త్యాగం చేసిన ఎందరో మహాను భావులను, సమర యోధులను స్మరించుకొని దేశానికి వారు చేసిన త్యాగాలను నేటి యువతకు తెలియ జేయాల్సిన అవసరం ఉందన్నారు. స్వచ్ఛ సర్వేక్షన్ అవార్డులలో మూడుసార్లు టాప్ టెన్‌లో విజయవాడ నగరపాలక సంస్థ ఉండటం, మెట్రో నగరాలకు దీటుగా అవార్డుని సాధించడం ఎంతో గొప్ప విషయమన్నారు. దానికి ముఖ్య కారణం మన అధికారులు, ప్రజలు, సిబ్బంది అన్నారు. ఘన చరిత్ర కలిగిన విజయవాడ నగరం రాబోయే కాలంలో కూడా అందరూ కలిసి సమిష్టి కషితో ముందుకు తీసుకువెళ్లాలి అన్నారు. విఎంసిలో విధి నిర్వహణలో వివిధ విభాగాల్లో 13 మంది శాఖాధిపతులు కాకుండా ఉత్తమ సేవలు అందించిన 99 మంది అధికారులు, సిబ్బంది, పారిశుధ్య కార్మికులకు ప్రశంసాపత్రాలను అందించారు. 15 మంది సిబ్బంది ఎన్టీఆర్ జిల్లా స్థాయిలో కలెక్టర్ యస్.డిల్లి రావు చేతుల మీదుగా అందుకున్నారు. విఎంసి యం.కె బేగ్ స్కూల్, పటమట వి.యం.సి స్కూల్, గాంధీజీ మున్సిపల్ హైస్కూల్ నుండి విద్యార్థులు ఎన్‌సిసి మార్చ్ పాస్ట్ నిర్వహించి జాతీయ గీతాలను ఆలపించారు.



అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కమిషనర్ దినకర్ పుండ్కర్, మేయర్ భాగ్యలక్ష్మి, డిప్యూటీ మేయర్ బెల్లం దుర్గ



పలువురు అధికారులకు ప్రశంసా పత్రాలు అందజేస్తున్న కమిషనర్, మేయర్, డిప్యూటీ మేయర్





క్యాలెండరును ఆవిష్కరించిన మేయర్

విజయవాడ నగర పాలక సంస్థ అభివద్ధి పరిచిన విజయవాడ నగర అందమైన చిత్రాలతో కూడిన డెస్క్ టాప్ క్యాలెండర్‌ను నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి ఆవిష్కరించారు. ఈ కార్య క్రమములో డిప్యూటి మేయర్ బెల్లం దుర్గ, కార్పొరేటర్లు బోయి సత్యబాబు, అదనపు కమిషనర్ (జనరల్) కె.శకుంతల, అదనపు కమిషనర్ (ప్రాజెక్ట్స్) కె.వి. సత్యవతి, చీఫ్ ఇంజనీర్ య, ప్రభాకర్, సిటీ ప్లానర్ జి.వి.జి.ఎస్.వి ప్రసాద్, చీఫ్ మెడికల్ ఆఫీసర్ డా.పి రత్నావళి, డిప్యూటీ కమిషనర్ (రెవి న్యూ)డి వెంకట లక్ష్మి పాల్గొన్నారు.

ప్రముఖ వ్యాపారవేత్త గాంధీకి నివాళి



ప్రజాశక్తి - తిరువూరు : ప్రముఖ ఎరువులు, పురుగు మందుల వ్యాపారవేత్త, ఆర్యవైశ్య ప్రముఖుడు నాళ్లా గాంధీ (74) అనారోగ్యంతో శుక్రవారం తిరువూరులోని ఆయన నివాసంలో మృతిచెందారు. ఆయనకు భార్య ఇద్దరు కుమారులు ఉన్నారు. తిరువూరు పూర్వ విద్యార్థుల అసోసియేషన్ ప్రోత్సాహంతో గాంధీ కుమారులు ఆయన కళ్లను దానం చేశారు. ఈ మేరకు ఖమ్మం ఐబ్యాంకు బృందం వచ్చి గాంధీ నేత్రాలను సేకరించారు. సిపిఎం సీనియర్ నాయకులు గుళ్లపల్లి వెంకటరత్నం, తిరువూ రు చాంబర్ ఆఫ్ కామర్స్ సొసైటీ చైర్మన్ కొత్తూరు గంగాధర్ గాంధీ వ్యక్తిత్వాన్ని తెలిపారు. మృదేహాన్ని సందర్శించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. పట్టణంలోని ఎరువుల, పురుగుమందుల, విత్తన వ్యాపారులు నివాళుల ర్పించారు.

నిరాశ్రయులకు భోజనం పంపిణీ







ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : స్థానిక సింగ్‌నగర్ పిఅండ్‌టి కాలనీలోని హరివిల్లు ఫౌండేషన్ కార్యాలయం వద్ద శుక్రవారం పేదలకు భోజనం పంపిణీ చేశారు. అతిథిగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కొత్తపేట బ్రాంచ్ చీఫ్ అకౌంటెంట్ సురేష్ బాబు మాట్లాడుతూ హరివిల్లు ఫౌండేషన్ సభ్యుల సేవలను కొనియాడారు. ఫౌండేషన్ అధ్యక్షులు ఎం.శశికాంత్ మాట్లాడుతూ కొన్ని సంవత్సరాలుగా తమ ఫౌండేషన్ తరపున పేదలకు వివిధ రంగాలలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, తమ సభ్యులందరూ ఇటువంటి సేవాకార్యక్రమాలలో చాలా ఉత్సాహంగా పాల్గొంటారని తెలియచేసారు. ఫౌండేషన్ వ్యవస్థాపకులు ప్రధాన కార్యదర్శి అయిన డాక్టర్.ఎం.వి. శరత్ కుమార్, ఫౌండేషన్ కార్యవర్గ సభ్యులు . ఎం.బాలసూర్యనారాయణ, . ఎం. శ్రీదేవి, . ఎన్.ఉషాదీప్తి, పాల్గొన్నారు.

మహిళల ఆరోగ్యంపై ప్రచారం ప్రారంభం

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్సిటీ : మహిళల ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వడానికి వావ్ (వెల్నెస్ ఆఫ్ ఉమెన్) పేరిట అంకుర హాస్పిటల్ ఫర్ విమెన్ అండ్ చిల్డ్రన్ ఆధ్వర్యంలో ప్రచారాన్ని ప్రారంభించినట్లు అంకుర హాస్పిటల్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ టి.వి.విజయ్‌కుమార్ శుక్రవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. మహిళల్లో ఆరోగ్య సమస్యలపై అవగాహన కల్పించి, ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించే ప్రయత్నంలో, యుక్తవయస్సు నుండి మెనోపాజ్ దశ వరకు అన్ని వయసుల మహిళల కోసం 10 రోజుల పాటు ప్రత్యేకంగా రూపొందించిన కార్యక్రమం వావ్‌ను ప్రారంభించినట్లు పేర్కొన్నారు. ఈ నెల 31వ తేదీ వరకు ఉదయం 10 నుండి సాయంత్రం 5 గంటల వరకు షెడ్యూల్ చేయబడిన ఈ వెల్‌నెస్ క్యాంప్ ద్వారా రూ.1000 తగ్గింపు ధరతో మహిళలకు ప్రత్యేకమైన ఆరోగ్య పరీక్షలను అందిస్తుందన్నారు.

రెయిన్‌బో చిల్డ్రన్స్ హాస్పిటల్‌లో గణతంత్ర వేడుకలు

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్సిటీ : స్థానిక కరెన్సీ నగర్‌లోని రెయిన్‌బో చిల్డ్రన్స్ హాస్పిటల్‌లో ఘనంగా గణతంత్ర వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా ఐదేళ్ళ బేబీ లనిత అనే బాలిక జాతీయ పతాకాన్ని ఆవిష్కరించింది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో యూనిట్ హెడ్ గుణశేఖర్ చౌదరి మాట్లాడుతూ కొత్త సంవత్సరంలో పిడియాట్రిక్ అంకాలజీ, పిడియాట్రిక్ హెమటో అంకాలజీలో డాక్టరేట్ ఆఫ్ మెడిసిన్ (డి.ఎం) చేసిన డాక్టర్ వీణా అక్కినేని ఆధ్వర్యంలో చిన్న పిల్లల్లో వచ్చే క్యాన్సర్‌కు చికిత్స చేసే విభాగాన్ని ప్రారంభించామన్నారు. డాక్టర్ వీణా అక్కినేని మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో మొదటి పిడియాట్రిక్ హెమటో అంకాలజీ విభాగం రెయిన్‌బో చిల్డ్రన్స్ హాస్పిటల్‌లో ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేట్ రిలేషన్స్ మేనేజర్ రామకృష్ణ, పలువురు వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.



రోడ్డు పనులు ప్రారంభం

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : రెడ్డిగూడెం మండలం కూనపరాజు పర్వ గ్రామం నుండి మాధవరం వెళ్లే రోడ్డు పునర్నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. ఈ పనులను ప్రారంభించిన జడ్‌పిటిసి సభ్యులు పాలంకి విజయ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ శాసన సభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ కషితో పి.ఆర్ డిపార్ట్మెంట్ నుండి మంజూరైన 66 లక్షల నిధులు కూనపరాజు పర్వ నుండి మాధవరం 4కిలోమీటర్లు పాడైపోయిన పంచాయతీ రాజ్ రోడ్డు పునర్నిర్మాణాన్ని పనులను ప్రారంభించారు.

సిపి కార్యాలయంలో వేడుకలు



ప్రజాశక్తి - విజయవాడ : 75వ గణతంత్ర దినోత్సవం సంద ర్భంగా ఎన్.టి.ఆర్.జిల్లా పోలీస్ కమీషనర్ వారి కార్యాల యంలో గణతంత్ర దినోత్సవ వేడు కలను ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నగర పోలీస్ కమీషనర్ కాంతి రాణా టాటా విచ్చేసి జాతీయ పతా కాన్ని ఆవిష్కరించి, గౌరవ వందనం సమర్పిం చగా, పోలీస్ బ్యాండ్ వారు లయబద్ధంగా జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమంలో ఈస్ట్ జోన్ డి.సి.పి. విశాల్ గున్ని , రూరల్ డి.సి.పి. అజిత వేజెండ్ల, అడ్మిన్ డి.సి.పి. మోకా సత్తిబాబు, ట్రాఫిక్ డి.సి.పి. కె.చక్రవర్తి, సి.ఎస్.డబ్ల్యూడి.సి. పి.రామకష్ణ, సి.ఎస్.బి.ఏ.డి.సి.పి. సి.హెచ్.లక్ష్మీపతి, హెడ్ క్వార్టర్ ఏ.డి.సి.పి. కె.శ్రీనివాసరావు, ఎసిపి.లు, ఇన్స్పెక్టర్లు, ఆర్.ఐ.లు, ఎస్.ఐ.లు, స్పెషల్ బ్రాంచ్, సి.సి.ఆర్.బి., పరిపాలనా విభాగం అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్యపై ధర్నా



ధర్నా చేస్తున్న రాజీవ్‌నగర్ వాసులు

ప్రజాశక్తి - అజిత్ సింగ్ నగర్ : పాత రాజీవ్ నగర్ కొత్త రాజీవ్ నగర్ ప్రకాష్ నగరాలలో 15 రోజులుగా మంచినీళ్లు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని వెంటనే నీటి సమస్యను పరిష్కరించాలని ధర్నా నిర్వహించారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు మాట్లాడుతూ 15 రోజులుగా మంచినీళ్లు రాకపోతే ప్రజలు ఎలా జీవిస్తారని మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వానికి మంచినీటి సమస్య పట్టదని నీళ్ళకు బదులు మందు ఎక్కడ పడితే అక్కడ దొరుకుతుందని విమర్శించారు. సెంట్రల్ నియోజకవర్గం శాసనసభ్యులు, కార్పొరేటర్లకు ప్రజా సమస్యలు పట్టవా అని ప్రశ్నించారు. పేదలకు కనీసం మంచినీళ్లు లేకపోతే కనీసం బోరు వాటర్ అయినా సప్లై చేయాలని, స్కూళ్లకు ఉద్యోగాలకు వెళ్లడానికి ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ప్రజలు సొంత డబ్బులతో వాటర్ ట్యాంకు తెప్పించుకున్నారని అన్నారు. ఇప్పటికైనా స్పందించి మంచినీటి సమస్యను తీవ్రం కాకుండా చూడాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున నగరంలో ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమానికి స్పందించిన డిఇ సింధూర మాట్లాడుతూ మంచినీటి సమస్య త్వరలో పరిష్కరిస్తామని చెప్పారు. ఆమె మాట్లాడుతుండగానే స్థానికులు ఉదయం వచ్చిన కలుషిత నీటిని తీసుకొచ్చి ఆమెకు చూపించారు. వెంటనే ఆమె వాటర్ ట్యాంకులు తెప్పించాలని కిందస్థాయి అధికారులకు ఆదేశించారు. చీఫ్ ఇంజనీర్ ప్రభాకర్ రావుతో సిహెచ్.బాబురావు మంచినీటి సమస్యపై ఆయనకు తెలిపారు. స్పందించిన ఆయన త్వరలోనే నీటి సమస్యను పరిష్కరిస్తామని ఆయన తెలిపారు. రాజీవ్ నగర్ ఏరియా ఇన్‌స్పెక్టర్ తాతారావు సిపిఎం సెంట్రల్ సిటీ కార్యదర్శి బి.రమణరావు, సెంట్రల్ సిటీ ప్రెసిడెంట్ కె.దుర్గారావు ఐద్వా రాష్ట్ర నాయకురాలు శ్రీదేవి సిఐటియు నాయకులు సిహెచ్.శ్రీనివాస్ డివిజన్ నాయకులు బొంగు రాంబాబు, మహిళలు ప్రజలు పాల్గొన్నారు.